ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★ ★

Regd. A-389.

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

110832

ఆంధ్రభూమి చందా రేట్లు	స్థానికంగా	పోస్టుద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు.28–00	28–00	85–20
అర్ధ సంవత్సరానికి	రు.12–00	15–00	18–60
మూడు నెలలకు	రు. 6–25	8–00	9–80

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు	
క్యాబినెట్ 99 అం॥ వరకు కాలం అం॥ 18	4–00
కంటాక్టు 100 అం॥ 12 వెలలకు ,,	8–00
కంపెనీలు టెండర్లు కోర్టు నోటీసులు ,,	6–00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,,	4–00

సంపుటి 4 : సంచిక 113 * సికిందరాబాద్ 25-1-1964 శనివారం * 6 పేజీలు : 7 నయాపైసలు

ఢాకా దారుణ హింసాకాండను కప్పిపుచ్చడమే పాక్ ఆశయం

ఫిబ్రవరి 8న ఎస్ జి వోల నిరసన దినం

కరువుభత్యం హెచ్చింపు కోర్కెను ప్రభుత్వదృష్టికి కొనిరావడానికి నిశ్చయించినట్టు శ్రీరాములు ప్రకటన

హైదరాబాద్, జనవరి 24 (పి టి ఐ)

కరువు భత్యం పదిరూపాయలు పెంచాలన్న తమ కోర్కెను ప్రభుత్వం దృష్టికి కొని వచ్చే నిమిత్తం రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగులు నాల్గవ తరగతిసిబ్బంది ఫిబ్రవరి 8వ తేదీన "ప్రదర్శన దినం" జరుపుతారు.

యస్. జి. వోల సంఘం. బాలవ తరగతి సిబ్బంది సంఘాలకుచెందిన ఒకటి వన్నెల అతలమంది సభ్యులు ఆరోజు రాష్ట్ర వ్యాప్తంగా "ప్రదర్శనదినం" జరుపుతారని రాష్ట్ర యస్. జి వోల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెల్పారు

నగరంలోను, జిల్లాస్థానాలు, తాలూకా కేంద్రాలలోను ఉద్యోగులు అనాడు ఆఫీసు పనివేళల అనంతరం ఊరేగింపులు బహిరంగ సభలు జరిపి, తమ కోర్కెను పునరుద్ఘాటిస్తూ తీర్మానాలు ఆమోదించి టెలిగ్రామల ద్వారా ఆ తీర్మానాలను ప్రభుత్వానికి పంపుతారని ఆయన చెప్పారు.

యస్. జి. వోల సంఘం కృషి

జీవన వ్యయం పెరుగుదల దృష్ట్యా కరువుభత్యం పెంచాలని యస్ జి వోల సంఘం కొంత కాలంగా కోరుతున్నదనీ తమ ఇబ్బందులు నివారణకు ప్రభుత్వం త్వరగా కొనగలదన్న విశ్వాసంతో యస్ జి వోలు గత నవంబర్ 6వ తేదీన "కోర్కెల దినం" జరిపారనీ, కానీ ఇంతవరకు ఏ విధమైన ఫలితం లేదనీ, ప్రయోజనం సిద్ధించే సూచనలు కూడా కనుపించలేదని శ్రీ శ్రీరాములు అన్నారు.

(ఉద్యోగుల కరువు భత్యం పది రూపాయలు పెంచిన పక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి 175 లక్షలు అదనపు వ్యయం కాగలదని అంచనా.)

ధరలు విపరీతంగా పెరిగిన కారణంగా కరువుభత్యం 20 రూపాయలు పెంచాలని కోరడం న్యాయమైనప్పటికీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎక్కువ భారం వేయరాదన్న ఉద్దేశంలో ఉద్యోగులు తమ కోర్కెను 10 రూపాయలకు మాత్రమే పరిమితం చేసుకున్నారని ఆయన చెప్పారు

1962వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువు భత్యం హెచ్చించిన మీదట, మద్రాసు మైసూరు ప్రభుత్వాలు కూడా తమ ఉద్యోగుల కరువు భత్యం హెచ్చించాయి. కాని కరువు భత్యం 5 రూపాయలు పెంచాలని జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సఫారీగా సిఫార్సు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయలేదని ఆయన పేర్కొన్నారు.

కరువు భత్యం, జీవనవ్యయ సూచికకు అనుగుణంగా ఉండాలన్న

(మిగత 2వ పేజీలో)

నికోసియా మసీదులో ప్రేలుడు సంఘటన

నికోసియా, జనవరి 24

నికోసియాలో గ్రీక్ ప్రజలు ఉండే ప్రాంతంలోని బైరఖ్తర్ మసీదు తాలూకు మీనార్ పై భాగంలో నిన్న రాత్రి పెక్కు పేలుళ్ళు సంభవించాయి

రాజపథ్‌లో కొద్దిసేపు నెహ్రూ విహారం

ప్రేమాభిమానాలు వెల్లువిరిసి ప్రజల జయజయ ధ్వానాలు

న్యూఢిల్లీ, జనవరి 24 పి.టి.ఐ

యు ఎన్ ఐ (ప్రధాని నెహ్రూ) నేడు రిపబ్లిక్ దినోత్సవ విన్యాస సందర్భంగా అలంకరించిన "రాజపథ్" పై కొంతసేపు కారులో ప్రయాణం చేశారు.

భువనేశ్వర్ నుండి అస్వస్థులుగా ఢిల్లీలో స్వగృహానికి తిరిగివచ్చిన తరువాత శ్రీ నెహ్రూ మళ్ళీ బయటి బయలేరడం ఇదే మొదటిసారి

శ్రీమతి ఇందిరాగాంధీ కూడా ఆయన వెంట ఉన్నారు

ప్రధాని కూర్చున్న కారు నెమ్మదిగా "రాజపథ్" పైన నెమ్మదిగా వెడుతూ దగ్గరచూచినజనతా హర్షధ్వానాలు చేశారు వారి నోటినుండి "నెహ్రూ జిందాబాద్" "జై హిందీ" అనే నినాదాలు అవిరామంగా వెలువడ్డాయి రెండుచేతులూ ఎత్తి ప్రధాని ప్రజలకు ప్రత్యభివాదం చేశారు.

తెల్లటి చుడిదార్ పైజామా, పైన

(మిగత 2వ పేజీలో)

కాశ్మీర్‌పై చర్చకు పాకిస్తాన్ అభ్యర్థన ప్రచారపు ఎత్తుగడ మాత్రమేనని ఇండియా స్పష్టీకరణ

భుట్టో ఆరోపణలకు సమాధానంగా భద్రతా మండలి అధ్యక్షునికి భారత ప్రతినిధి లేఖ

ఐక్యరాజ్యసమితి జనవరి 24 (పి. టి ఐ)

కాశ్మీర్ సమస్యపై భద్రతామండలి సత్వర సమావేశం జరగాలన్న పాక్ అభ్యర్థన "కేవలం ప్రచారంకోసం ఉద్దేశించిన చర్య మాత్రమేనని ఇండియా స్పష్టపరిచింది. అంతేకాక అటి చర్య" వల్ల ప్రజల జీవితం ఎంతగా దుఃఖపూరితం, బాధాకరం అవుతుందన్న విషయాన్ని పాకిస్తాన్ నిర్లక్ష్యంగా తోసిపుచ్చుతున్నదని కూడా భారత ప్రభుత్వం నిశితంగా విమర్శించింది.

భద్రతామండలి అధ్యక్షుడైన బొలీవియా ప్రతినిధి డాక్టర్ కాస్త్రోలోకు పంపిన లేఖలో ఇండియా పై విధంగా తెలిపింది తూర్పు పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాక వర్గానికి హానికరంగా జారీయైనట్టి రెండు రేగిన దస్త్రాలను కప్పిపుచ్చుకోవాలన్న ఉద్దేశంతో పాక్ భద్రతామండలి సమావేశాలకు అభ్యర్థించినదని ఈ లేఖ వివరిస్తున్నది

పాక్ విదేశాంగ మంత్రి భుట్టో, భద్రతామండలి సమావేశం సత్వరం జరగాలని కోరుతూ పంపిన లేఖకు సమాధానంగా సమితిలోని భారత ప్రతినిధి శ్రీ బి ఎన్ చక్రవర్తి డాక్టర్ కాస్త్రోలోకు ఈ లేఖను అందజేశారు భద్రతామండలి ఈ కేసయాలపై చర్చకు సమావేశమైన పక్షంలో వచ్చే ఆరోపణలు, ప్రత్యారోపణలవల్ల భారత ఉపఖండంలో మతకల్లోలాల పరిస్థితి నెలకొనగలదని శ్రీ చక్రవర్తి హెచ్చరించారు

ఇండియన్ యూనియన్‌లో జమ్మూ కాశ్మీర్ విలీనం గురించి పాకిస్తాన్ చేసిన ఫిర్యాదులు తోసిపుచ్చుతూ ఆ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వానికి మధ్యగల సంబంధాలనేవి కేవలం అంతరిక వ్యవహారమని శ్రీ చక్రవర్తి సమాధానమిచ్చారు. లోగడ కూడా ఇదే విధంగా పాకిస్తాన్ చేసిన ఫిర్యాదులు వాటికి భారతదేశం సమాధానాలను పేర్కొంటూ "పరిస్థితి చల్లబడ్డదనుకొన్నదనుకుంటూ" పాకిస్తాన్ చేసిన ఆరోపణకు ఆధారంగా చెప్పలేనంతగా దానికి తగిన కొత్త మార్పులేవీ కాశ్మీర్ రాష్ట్రం, ఇండియన్ యూనియన్ రాజ్యాంగ సంబంధాలలోను భవించలేదని ఆయన ఆ లేఖలో తెలిపారు.

ఈ లేఖను భారత ప్రతినిధి శ్రీ చక్రవర్తి నేడు ఉదయం సమితి అందజేశారు.

జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రానికి భారత కేంద్రప్రభుత్వానికి మధ్య సంబంధాలు భారత రాజ్యాంగ సిద్ధమైనవని. తదనుగుణంగా జరిగే మార్పులవల్ల ఇండియన్ యూనియన్‌లో

(మిగత 8వ పేజీలో)

సమావేశం వాయిదాకు ఇండియా అభ్యర్థన

ఐక్యరాజ్యసమితి, జనవరి 24 (రాయిటర్)

కాశ్మీర్ సమస్యపై చర్చకు పాక్ అభ్యర్థనను పురస్కరించుకొని జరుగనున్న భద్రతామండలి సమావేశాన్ని వాయిదా వేయవలసిందని ఇండియా అభ్యర్థించినట్టు తెలుస్తున్నది

భారత ప్రతినిధివర్గ భద్రతామండలి అధ్యక్షునికి అందచేసిన లేఖ పారాంగా పై విషయాన్ని ఐక్యరాజ్యసమితి అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

రాష్ట్రానికి ఏకసభ్య విజిలెన్స్ కమిషన్

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ జనవరి 24

కేంద్ర ప్రభుత్వం మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఒకే ఒక సభ్యునితో విజిలెన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ ఎన్ సంజీవరెడ్డి ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

పాక్ ప్రతిపక్షాల ఐక్య సంఘటనపై ప్రభుత్వ ఆరోపణలు

రావల్పిండి, జనవరి 24 పి టి ఐ

ముస్లిం లీగ్‌లోని ఒక వర్గం అవామీ లీగ్, అవామీ పార్టీల సమైక్యతద్వారా ఏర్పడిన నేషనల్ డెమోక్రాటిక్ ఫ్రంట్‌పై పాక్ ప్రభుత్వ అధికార వర్గ నాయకులు తీవ్ర ఆరోపణలతో వ్యతిరేక ప్రచారం ప్రారంభించారు.

కేంద్ర మంత్రులుగా శాస్త్రి, సంజీవయ్యల ప్రమాణస్వీకారం

రాష్ట్రపతి భవన్‌లో నిరాడంబర కార్యక్రమం

న్యూఢిల్లీ జనవరి 24 (పి.టి.ఐ)

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ దామోదరం సంజీవయ్య చేత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు పదవీప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీ శాస్త్రి పోర్ట్‌ఫోలియో లేనిమంత్రిగాను శ్రీ సంజీవయ్య కార్మిక, ఉద్యోగశాఖల మంత్రిగాను ప్రమాణస్వీకారం చేశారు

ప్రమాణ స్వీకారోత్సవం రాష్ట్రపతి భవనంలో జరిగినది

హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైనారు ప్రధాని నెహ్రూ రాలేదు

శ్రీ శాస్త్రి మంత్రివర్గంలో బాలవసానం ఇచ్చారు శ్రీ సంజీవయ్య చిట్టచివరిస్థానం

శ్రీ సంజీవయ్య కార్మిక మంత్రిగా నియమితులు కావడంతో శ్రీ జె. ఎల్ హాథీ కార్మిక, ఉద్యోగశాఖల స్టేట్ మంత్రి పదవినుండి విరమించినట్టు. ఇదిమీద ఆయన సరళతా పాలకేశాకీర్తి వృద్ధిశాఖ మంత్రిగా వ్యవహరిస్తారు

ప్రమాణస్వీకారాన్ని తరలు రాష్ట్రపతితో తనిపిరు పేరి చారు

యు యస్. ఐ విలేకరి ఇలా వ్రాస్తున్నాడు.

శ్రీ శాస్త్రి విదేశాంగ మంత్రిత్వశాఖలో ప్రధాని నెహ్రూ గది ప్రక్కనే ఉన్నగదిని కేటాయించినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రపతి భవనంలో ప్రమాణస్వీకారం జరిగిన కొన్ని నిముషాలలోనే శ్రీ శాస్త్రిని మంత్రిమండలి కార్యదర్శి శ్రీ యస్ ఎస్. ఖేరా విదేశాంగశాఖకు తీసుకువెళ్లారు. అక్కడ శ్రీ ఖేరా శ్రీ శాస్త్రి కేటాయించిన గదిని చూపించారు

ఆ గదిని ఇరువురూ శ్రీ మెహతాయ్ విదేశాంగశాఖ కార్యదర్శిగా ఉన్నప్పుడు వాడుకుంటూ ఉండేవారు

త్వరలో శ్రీ నెహ్రూ శ్రీ శాస్త్రి నిర్వహించవలసినవిధులను నిర్ణయిస్తారని తెలుస్తున్నది

అవన్నీకూడా సాధారణ పరిస్థితులలో ప్రధాని స్వయంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలే

వాటిని ముఖ్యంగా మూడు వర్గాలుగా క్రింద పేర్కొనవచ్చు.

1. విదేశాంగ వ్యవహారాలు, అణుశక్తి
2. మంత్రిమండలి సచివాలయం
3. పానింగ్ కమిషన్

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇటీవలలో ప్రధాని నిర్వహిస్తూ వచ్చిన రాజకీయ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తారు ప్రధాని ఇటీవలి దుర్భరమైన తీవ్రమైన బాధ్యతలను మోస్తూ ఉంటారు దైనందిన కార్యక్రమాలపాలు మాత్రం శ్రీ శాస్త్రి చూసుకొంటారు.

మంత్రివర్గంలో శ్రీ శాస్త్రి స్థానం వాల్లవ దైనప్పటికీ ప్రధాని నెహ్రూ తరువాత రెండవ వ్యక్తిగా ఆయన త్వరలోనే రూపొందినట్టు మారవలసివచ్చాయి.

శ్రీ శాస్త్రి పదవీ సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొన్న కొద్దిమంది కాంగ్రెస్ నాయకులలో ఒకరవడమే కాకుండా పార్టీలోని అన్ని వర్గాల విశ్వాసాన్ని, మద్దతును కలిగినవ్యక్తి

ఆరు నెలలక్రితం కామరాజ్ పథకాన్ని అనుసరించి పదవీ రమణ చేసిన శ్రీ శాస్త్రి ఇప్పుడు పార్టీ విధానాలను అమలు పరచడానికి కీలకాత్మకమైన నిర్ణయాత్మకమైన చర్యలు గైకొనవలసిన

(మిగత 2వ పేజీలో)

రేడియో ద్వారా నేడే రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, జనవరి 24 (పి టి ఐ)

గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ రేపు రాత్రి 8.30గంటలకు రేడియోద్వారా జాతి ప్రజలకు సందేశాన్నిస్తారు. ఈ సందేశాన్ని అన్ని కేంద్రాలు ప్రసారం చేస్తాయి.

పెరూ మంత్రుల సమావేశానికి పాకిస్తాన్ షరతులు

కరాచీ జనవరి 24 (ఎ పి.)

పశ్చిమ బెంగాల్‌లో పరిపూర్ణ ప్రశాంతత నెలకొన్న తరువాత అస్సామ్ త్రిపురాల నుండి తరిమివేయ బడిన ఇండియన్ ముస్లిములను తిరిగి తమ స్వస్థానాలకు వెళ్ళడానికి అవకాశాలు కల్పించే పరతుపై ఉభయ దేశాల హోం మంత్రుల సమావేశానికి తమ ప్రభుత్వం అంగీకరి చగలదని పాకిస్తాన్ నేడు ఇండియాకు తెలియజేసింది

పాకిస్తాన్‌లో ఇండియా రాయబారి శ్రీ జి. పార్థసారథిని విదేశాంగ శాఖ కార్యాలయానికి పిలిచి రాష్ట్రపతి అయూబ్ సమాధానాన్ని పాక్ అధికారులు అందజేశారు.

జనవరి 15వ రాష్ట్రపతి వ్రాసిన లేఖలో రెండు ప్రతిపాదనలు చేశారు.

మత సామరస్యం నెలకొల్పాలనీ ఉభయ దేశాల అధికేసలు సయోధ్య విజ్ఞప్తి చేయాలన్నది ఒకటి

ఉభయ దేశాలలోను మత కల్లోలాలను వెంటనే అణచివేసి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనేందుకుగాను ఉభయ దేశాల హోంమంత్రుల సమావేశం జరపాలన్నది రెండవది.

(మిగత 8వ పేజీలో)

నగర మునిసిపల్ కార్మికులపై పోలీసుల లాఠీచార్జి

కార్పొరేషన్ కార్యాలయంవద్ద దౌర్జన్య సంఘటనలు

వేతనాలస్కేళ్లు పెంచాలని, చౌకదుకాణాలు ఏర్పాటు చేయాలని మెమొరాండంలో విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 24 (పి. టి. ఐ)

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఈ రోజు సాయంకాలం పోలీసులు మునిసిపల్ కార్మికుల గుంపును చెదరగొట్టడానికి స్వల్పంగా లాఠీచార్జి చేసారు.

కార్మికులు పోలీసు బృందంపైరాళ్లు రువ్వడారంభించారని. వెళ్ళిపోవలసిందిగా కోరినప్పటికీ అందుకునిరాకరించారని పోలీసులు చెబుతున్నారు.

పోలీసువర్గాల వద్దనుండి అందిన సమాచారం ప్రకారం లాఠీచార్జిలో ఆరుగురికి స్వల్పగాయాలు తగిలాయనీ, ఇద్దరుసబ్ ఇన్‌స్పెక్టర్లతో సహా 14గురి పోలీసు ఉద్యోగులకు రాళ్ళదెబ్బలు తగిలాయి.

6.00వరకు ఉన్న కార్మికులు మునిసిపల్ కమిషనర్ అజిత్‌సింగ్‌కు మెమొరాండం సమర్పించడానికి సికింద్రాబాద్ నుండి ఊరేగింపుగా వెళ్ళారు. ఆ మెమొరాండంలో వారు ఇతర కోర్కెలతో పాటు మునిసిపల్ కార్మికుల వేతనాల స్కేళ్ళను సవరించాలనీ, వారికోసం చౌకధరల ఏర్పాటు చేయాలనీ కోరారు.

ఊరేగింపు కార్పొరేషన్ కార్యాలయాలకు సంగగజాల దూరంలో ఉన్నప్పుడు పోలీసులు వారిని ఆపివేశారు అంగీకార వర్గాలద్వారా తెలిసిన సమాచారాన్ని బట్టి మునిసిపల్ కమిషనర్ ముందుకు వెళ్ళదలచారు. అప్పుడు కార్పొరేషన్ కార్యాలయం గేటు మూసేశారు అయితాగుంపు ముందుకు త్రోసుకు రావడం ప్రారంభించినది పోలీసుల హెచ్చరికలు పనిచేయలేదు ఇంతలో రాళ్ళు రువ్వడంకూడా ప్రారంభించారు అప్పుడు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి చేశారు.

తర్వాత గుంపు చెదరిపోయినదని రాత్రి పోలీసులు చెప్పారు. ఆ ప్రాంతంలో ఇప్పుడు పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది.

గాయపడి ఆస్పత్రిలో చేర్చబడిన వారిలో నలుగురినితప్ప తక్కినవారి వంతా చికిత్సచేసి ఇళ్ళకు పంపేశారు ఇంకా ఆస్పత్రిలో ఉన్న నలుగురిలో ఇద్దరు పోలీసులు, ఇద్దరు కార్మికులు ఉన్నారు.

జిల్లా, మండల కమిటీలలో ప్రాతినిధ్యంపై రాష్ట్రకాంగ్రెస్ ప్రత్యర్థి వర్గాల మధ్య రాజీ

హైదరాబాద్, జనవరి 24 (ఎ ఎస్.ఎస్.)

ప్రదేశ్‌కాంగ్రెస్ ఆఫీసు శ్రీ యం. వి. కృష్ణప్ప నగరానికి చేరుకోవడంతో పార్టీ ఎన్నికల సన్నాహాలు ప్రారంభమైనాయి.

శ్రీ కృష్ణప్ప నియమించిన జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లు చాలా మంది నగరానికి చేరుకున్నారు.

జిల్లా స్థాయిలోను, మండలాల స్థాయిలోను ఏ గ్రూపుకు ఎన్ని స్థానాలిచ్చారో గ్రూపుల వారుకులు ఒక ఒప్పందానికి కుదుర్చుకున్నట్టు సన్నిహిత వర్గాల ద్వారా విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఫిబ్రవరి 23 వరకల్లా ఎన్నికలు పూర్తి కావాలి.

జనవరి 29 నుండి మండల స్థాయి ఎన్నికలు ప్రారంభమవుతాయి.

ఒక పనామా పెట్టె కొంటే మీ అదృష్టం కొన్నట్లే....

పారిశ్రామిక ప్రదర్శనమునందు

మా పనామా సిగరెట్టులాలకు దయచేయండి

మా ప్రదర్శనశాల అజంతా గేటు ఎదురుగానున్నది

మా ఆకర్షణీయమైన బహుమతుల స్కీమును పరిశీలించండి

ఒక పనామా సిగరెట్టు పెట్టెను కొని ఒక బహుమతి చీటిని ఉచితంగా పొందండి

మార్కెట్ ధరల

1వ	బహుమతి	సర్వి రేడియోగ్రాం 6 వాల్వులు 4 బాండ్లు పిలారు 8 బాండ్లు 2000–0–0
2వ	,,	గుల్ మార్ క్విన్ ఏర్ కూలర్
3వ	,,	పోఫా సెట్టు
4వ	,,	ఉష పెడస్టల్ ఫ్యాను
5వ	,,	గోల్డెన్ క్యాప్ పెట్టె
6వ	,,	హెచ్ యం. టి లేడీస్ గడియారం
7వ	,,	జంట్సు ,,
8వ	,,	తుపాకి చేయులోహముతో చేయబడిన జగ్, ఇంకా అందమైనవి 6 గ్లాసులు
9వ	,,	డిన్నర్ సెట్టు
10వ	,,	టి సెట్టు, ట్రేతోసహా
11వ	,,	ఘనమైన అరిస్టోక్రాట్ టేబుల్ లాంప్] 2000–0–0
12వ	,,	అందమైన కాఫీ సెట్టు, ట్రేతో సహా
13వ	,,	తోలు సూటు కేస్
14వ	,,	3 ప్లాస్టిక్ బకెట్టు
15వ	,,	జంట్సు వ్యాండు బ్యాగ్
16వ	,,	ప్లాస్టిక్ వండ్లి పెట్టు ట్రేతో సహా
17వ	,,	ఒక డజను గ్లాసులు
18వ	,,	టేబుల్ ల్యాంపు
19వ	,,	అందమైన పూలగుచ్చము పూచు వేణి జత
20వ	,,	స్త్రీల హ్యాండ్ బ్యాగ్
21వ	,,	వండ్లి రసము గ్లాసులు ఒక డజను
22వ	,,	ఆరు గ్లాసులు జగ్‌తో సహా

మొత్తం రూ. 4000–00

"డ్రా" జరిగిన తేదీ మంచి ఒక వెలలోగా బహుమతిని గెలుచుకున్నవారు తమ బహుమతిని తీసుకుపోని పక్షంలో ఆ వస్తువులు కార్యాలయం వారి తగును ఆ పైన వాటి పై ఎవరికీ క్లెయిముండదు మీ కిచ్చే సూచనను జాగ్రత్త పరుచుకోండి దానిని పోగొట్టుకుంటే మా బాధ్యత లేదు

"డ్రా" ప్రదర్శన అక్షరయిన మరుసటి రోజున జరుగుతుంది.

డిస్ట్రిబ్యూటర్లు :

జి. ఎమ్. డోసి

బొగ్గులగుంట, హైదరాబాద్. ఫోన్ : 33552

బయొలాజికల్ ప్రొడక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్

హైదరాబాద్ వారు

తమ కంపెనీ పదవ వార్షికోత్సవం నేడు ఆజమాబాద్‌లో జరుపుకుంటున్న సందర్భంలో

డాక్టర్ డి. వి కె. రాజు గారికి. ఎమ్. ఎస్ సి., పి హెచ్. డి (లండన్) ఎ. ఇ ఐ సి.

బోర్డు డైరెక్టర్లకు

పెంటగాన్ స్టీల్ ఇండస్ట్రీస్

(రసాయనిక యంత్రాలను తయారుచేయువారు)

108, వాకర్‌టౌన్, సికిందరాబాద్

మేనేజ్ మెంటు వారు

హృదయపూర్వక శుభాకాంక్షలందజేస్తున్నారు

పంచాంగం

శనివారం

25-1-64

శ్రీ శోభకృత్ సంవత్సరం మాఘ శుద్ధి పంచమి తెల్లవారు 2.54 వరకు. రోహిణి నక్షత్రం 3 19 వరకు వర్జ్యం ఉదయం 7-56 మొదలు 9-26 వరకు పుర్వార్జ్యం రాత్రి 8-28 మొదలు 9-58 వరకు

తిథిద్వయం (11 12లు)

వ్యాపారములకు:- వెడి బంగారాలు తేజి ప్రతిమాలు తెజి మాసె దినములు తేజి కర్పూరం, చక్కెర పెరుగు అవకాశముంది

రైతులకు:- అన్ని వ్యవసాయపు పనులకు. మాతన ప్రారంభములకు అనుకూలము.

మంచిచెడ్డలు:-ప్రయాణాలకు దస్తావేజులు బ్రాయుటకు, కోర్టు వ్యవహారాలకు. విద్యావ్యాసంగాలకు మీటింగులు హాజరుగుటకు, ఉదయం మంచిది మధ్యాహ్నం అధికారులను చూచుటకు స్థిరాస్తి లాభాదేవీలకు యంత్రములతో వ్యవహరించుటకు మంచిదినము

అదృష్ట సంఖ్యలు:- 7-8-9.

ఆంధ్రభూమి

శనివారం, 25 జనవరి, 1964

కల్లోల ప్రపంచంలో అవకాశవాదం

ప్రపంచ యుద్ధం అనేది లేదు గాని ప్రపంచ మంతటా పంఘర్షణ ద్వేషం, కార్పణ్యం-నిండుగా అలముకున్నాయి. ఒక రకంగా చూస్తే ప్రపంచ యుద్ధం కన్నా హీనమైన స్థితి యిది. తనకు ఎవరు మిత్రులో, ఎవరు శత్రువులో ఏ దేశానికీ తెలియదు. రకరకాల రక్షణ కూటాలు ఒడంబడికలు ఉన్నాయి. ఐతే అవసరార్థం ఒకొక్క దేశం ఒక గడినుండి మరొక గడిలోకి మారుతూంటుంది. లేదా ఒక గడిలో నిలబడి పక్క గడిలోకి చేతులు చాచుతూంటుంది.

ఆఫ్రికాలో అశాంతి. సంఘర్షణ: పశ్చిమాసియాలో అశాంతి; ఇండియా-పాకిస్తాన్ భూఖండంలో అశాంతి, ఆగ్నేయాసియాలోని దక్షిణ వియత్నామ్, మలయా, సింగపూర్, బోర్నియో, ఇండొనీషియా-సర్వత్రా అశాంతి. బెర్లిన్ సాకుగా పశ్చిమ రాజ్యాలకూ రష్యాకూ తగాయిదా క్యూబా సాకుగా అమెరికా రష్యాల మధ్య పెనగులాట. ఆగ్నేయాసియాలో జోక్యం చేసుకోవాలని ఫ్రెంచి నియంత డిగాల్ శాంతప్రయత్నం; చైనాతో చెలిమికోసం తహతహ; ఫ్రాన్సు ప్రవర్తనపట్ల బ్రిటన్-అమెరికాల ఆగ్రహం. పశ్చిమాసియాలో జోర్డన్ నదిలో కలహం జలాల ప్రవాహం.

ప్రపంచ దేహంలోని ప్రతి అవయవంలోనూ ఏదో రుగ్మత. ఐనా ప్రపంచ శాంతి దేహం ఆరోగ్యకరంగానే ఉందని అంతర్జాతీయ అధినేతల సంతృప్తి

ఇండొనీషియా - మలేసియాల మధ్య సరిహద్దు సంఘర్షణ నిలుపు చేయడానికి అంగీకారం కుదిరిందని మొన్నటి వార్త. అమెరికా ప్రభుత్వం జోక్యం చేసుకుని కరకమైన బలవంతపు ఒడంబడికకు ఉభయులనూ తీసుకు వచ్చింది అంటే ప్రసుతానికి ఇండొనీషియా చైనాకు ఊడిగం చేయడం మాని అమెరికా మాట రవ్వంత వింటున్నది. ఇండొనీషియా కమ్యూనిస్టు పార్టీకి కొంచెం శృంగభంగం ఐతే యింతటితో చైనా డింగ్ కోరు నిగంతసుకర్నోను మళ్ళీ రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తుంది విచిత్రమేమిటంటె ఆగ్నేయాసియాలో శాంతి నెలకొల్పడం కోసం ఏకకాలమందు అమెరికా, రష్యా, చైనాలు ప్రయత్నించే సరికి ఆశాంతి కాస్తా భగ్నమై ప్రతిచోటా మంటలు లేస్తున్నాయి. ఆశాంతి అనేది తమ అధ్యక్షత్వం క్రిందనే ఉండాలని ముగురూ పట్టుదలగా ఉన్నారు. ఇంక శాంతి అనేది ఎలా ఏర్పడుతుంది?

ఆగ్నేయాసియా దేశాలలో ప్రతిచోటా సమృద్ధిగా చైనీయులున్నారు వాళ్ళను సాధనగా చేసుకుని కమ్యూనిజమ్ వ్యాప్తి చేయడమే కాక దేశాలను తమ గుప్పెటలో పెటుకోవాలని చైనా ప్రయత్నిస్తున్నది. సుకర్నో వంటి ప్రబుద్ధులు చైనాతో సహకరిస్తూ పశ్చిమ రాజ్యాలను బెదిరిస్తూ అటూయిటూ సహాయం గుంజి లాభం పొందాలని చూస్తున్నారు. మలేసియా ప్రధాని తుంకు అబ్దుల్ రహమాన్ ఒక్కడే ఆ ప్రాంతంలో కమ్యూనిస్టు వ్యతిరేకంగా నిలబడ్డాడు. కమ్యూనిజమంటే భయిటో, కమ్యూనిస్టు గెరిల్లాలు ఎటువంటి రాక్షస కృత్యాలు సాగించగలరో రహమాన్‌కు. మలయా ప్రజలకు అనుభవపూర్వకంగా తెలుసు. ఆగ్నేయాసియాలో చైనీయుల జనాభా ఒక ప్రమాదకరమైన శక్తి. వాళ్లను చైనా ప్రాబల్యం నుండి విడదీయడం కష్టసాధ్యం.

అంచేత ఆగ్నేయాసియాలో సంఘర్షణలు అంతసులభంగా పరిష్కారం కావు. చిరకాలం అలా రాజుకుంటూనే ఉంటాయి. పైగా ఆగ్నేయాసియాలోనూ ఆఫ్రికాలోనూ యిప్పుడు నియంతలకు గిరాకీ ఎక్కువగా ఉంది. నియంతలు ఎక్కువైన ప్రతి భూభాగంలోనూ సంఘర్షణలు తప్పవు. అమెరికన్ ప్రభుత్వానికి నియంతలంటే ఏ మాత్రం అభ్యంతరం లేదు: కావలసిందల్లా వాళ్ళు తమ పక్షాన ఉండడమే అంతటి అవినీతికరమైన స్వార్థ దృష్టి చివరకు బెడిసికొడుతుందని అమెరికన్ పాలకులు అర్థం చేసుకోలేకండా ఉన్నారు. ఎన్ని దెబ్బలు తగిలినా గుణపాఠం నేర్చుకోలేకండా ఉన్నారు.

పాకిస్తాన్‌లో, దక్షిణ వియత్నామ్‌లో, కొరియాలో,-ప్రతిచోటా అమెరికన్ పాలకులు తప్పుడు విధానాలనే అనుసరించారు. ఇంకా అనుసరిస్తున్నారు. నిన్న మొన్న అమెరికన్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ డీన్ రస్క్ న్యూయార్కులో ప్రసంగిస్తూ, పాకిస్తాన్. ఇండియా-రెండు దేశాల రక్షణకూ అమెరికా సహాయం చేస్తుందని హామీ నిస్తూ, ఆ రెండు దేశాల మధ్యా వైరం కొనసాగుతూండడం శోచనీయమని నిట్టూర్చారు. అమెరికన్ పాలకులు యిప్పటికీ వివేకోదయం రాలేదనడానికి అంతకన్న నిదర్శనం ఏం కావాలి! పాకిస్తాన్‌కు కావలసింది ఇండియాతో నిరంతర కలహమే గాని స్నేహం కాదు. ఆసంగతి అమెరికాకు స్పష్టంగా తెలుసు. తన ఆయుధ సహాయం మితిమీరడం వల్లనే పాకిస్తాన్‌కు కోరలు వచ్చాయని తెలుసు. ఐనా సరే డీన్ రస్క్ అంత సంగనాచిలా మాటాడుతూంటే ఏమనుకోవాలి?

అమెరికన్ ఆయుధ సంపత్తితో ఒళ్లు తెలియని పాకిస్తాన్ ఇండియాను నిరంతరం బెదిరిస్తుంది; కాశ్మీర్‌ను కబళించాలని ప్రయత్నిస్తుంది; అందుకోసం చైనాను కౌగిలి చుకుంటుంది. ఐనా సరే డీన్ రస్క్ కళ్లకు ఇండియా పాకిస్తాన్‌ల మధ్య తేడా కనబడడం లేదు! ప్రపంచంలో ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడానికి అమెరికా నిజంగా ఎంతో త్యాగం చేస్తున్నది అంతులేని ధనం ధారపోస్తున్నది; లక్షలాది అమెరికన్ సైనికుల ప్రాణాలను వెచ్చిస్తున్నది అదంతా వృథా అవుతూ చేసిన త్యాగం అడుగుతున్నది గాని కారణం అర్థం చేసుకోలేక పోతున్నది నియంతలకు ఎలుపోసి పెంచి వాళ్ల కోరలు సానబట్టి వాళ్ల సహాయంతో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ప్రయత్నిస్తే చివరకు ఆ నియంతలు ప్రజాస్వామ్యాన్ని భక్షించి అమెరికాను నిర్లక్ష్యం చేస్తారు నేడు ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ గాని ఆఖరికి ప్రెసిడెంట్ డిగాల్ గాని చేస్తున్నదని సరిగా అదే. అందుకే నేటి ప్రపంచం యింత కల్లోల భరితంగా ఉంది.

ఎన్. జి. వోల నిరసన దినం

(1వ పేజీ తరువాయి)

సూత్రాన్ని ప్రభుత్వం సూత్రపాయంగా అంగీకరించాలన్నది తమసంఘం అభ్యర్థనలలో ఒకటని ఆయన చెప్పారు

ఉద్యోగుల ఇబ్బందులను సానుభూతితో పరిశీలించగలరని తమ ఆందోళనను తీవ్రతరం చేయవలసిన అగత్యం ఏర్పడబోదని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు

ఆయన ఒకప్రశ్నకు జవాబుచెబుతూ "వ్రదర్శనలదిన " జరిపిన తర్వాత. ప్రభుత్వం, తమకో రెక్కమ అంగీకరించిన పంథాలో ఉద్యోగుల సంఘాలు ఆందోళనమీద్రవతరంచేయవలసిన పరిస్థితి ఏర్పడగలదని అన్నారు.

నగరంలో ఉద్యోగులకు అదనపు సహాయం ఆవశ్యకత

హైదరాబాద్‌కు (బి)నగరహోదాలభించినఫలితంగా, నగరంలోఉన్న యన్ జి ఓ లకు సిటీ అలవెన్సు హెచ్చించాలని తమసంఘం కోరుతున్నదని ఆయన చెప్పారు. సచివాలయంలోను, ఇతర శాఖాలయాలలోను పనిచేసే ఒకే హోదాగల ఉద్యోగుల మధ్య వేతనాలలో వ్యత్యాసాలను ఖండించాలన్నది కూడా తమ సంఘం అభ్యర్థనలలో ఒకటని పేర్కొన్నారు

హైదరాబాద్‌ను "బి-1" నగరంగా పరిగణించిన తర్వాతఇక్కడఉన్న కాలవ తరగతి కేంద్ర ప్రభుత్వోద్యోగికి అదే హోదాలో ఉన్న రాష్ట్రప్రభుత్వోద్యోగికంటె 10 రూపాయలు ఎక్కువ లభిస్తున్నదని మూడవ తరగతి ఉద్యోగుల విషయంలో ఈ వ్యత్యాసం 24 రూపాయలు ఉన్నదని శ్రీశ్రీరాములు వివరించారు.

హత్యాయత్న నేరంలో ముద్దాయి విడుదల

(ఆంధ్రభూమి విలేఖరి)

పత్తికొండ జనవరి 24

స్థానిక జ్యుడిషియల్ రెండవ తరగతి మేజస్ట్రేట్ శ్రీ యం. రామచంద్రారెడ్డి జనవరి 21వ తేదీన కొత్తపేట గ్రామస్థులు బోయశేకు హనుమంతు గొల్ల తిప్పన్న అనువారలను సి.ఆర్. పి.సి. 251 ఎ (11) సెక్షన్ క్రింద విడుదల చేస్తూ తీర్పుచెప్పారు మేజస్ట్రేటు తమ తీర్పులో ప్రాసిక్యూషన్ వారు ముద్దాయిలపై ఐపిసి 324 సెక్షన్ 34 సెక్షన్‌తో పాటుగా బనాయించిన నేరములను ఋజువు చేయడంలో విఫలులైనారని అన్నారు.

దేవనకొండ పోలీసు పబ్లియస్సు వెక్టరు శ్రీ ఆర్ భాస్కరరెడ్డి గత సంవత్సరము అక్టోబరు 28వ తేదీన సుమారు 5 గంటలప్పుడు పింజరిమస్తాన్ అనునతడు గొల్లెలను మేపుకొనుచుండగా మొదటి ముద్దాయి కొడవలితోను, రెండవముద్దాయి నిలాయుధుడుగానువచ్చి,ఒకగొల్లెవాన్ని కొన్నిదివాల క్రింద పింజరిమస్తాన్ కొట్టినందుకు పగతీర్చుకొనుటకు వచ్చినామని. మొదటి ముద్దాయి కొడవలితో మస్తాన్ ఎడమ చెవిపై కొట్టినాడని రెండవ ముద్దాయి ఒకరాయితీసి యెడమభుజముపైన విపుపైన కొట్టి, మారణాయుధముతో చిన్న గాయాలు కల్గించినారని పేరారోపణ చేశారు.

ప్రాసిక్యూషన్ పరంగా అయిదుగురు పాడులు ముద్దాయిల పరంగా ఒక్కరు విచారించబడ్డారు.

స్థానిక అడ్వొకేటు శ్రీ హెచ్. బి. రామమూర్తి ముద్దాయిల పరంగా ప్రాసిక్యూషన్ సాక్షులను రెండవశ్రేణి ఎపిపి. శ్రీ మన్యం రాధాకృష్ణ హాజరయినారు.

భద్రతామండలిలో కాశ్మీర్ సమస్య:

ఇండియా వ్యతిరేక తీర్మానాలను రష్యా వీటో చేయడం తథ్యం

మాస్కో జనవరి 24 (పిటిఐ)

కాశ్మీర్ సమస్యపై చర్చజరపడానికి పాకిస్తాన్ భద్రతామండలి సమావేశాన్ని కోరడం పట సోవియెట్ అధికారులు ఆశ్చర్యాన్ని ప్రకటించినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది

భద్రతామండలి తిరిగి కాశ్మీర్‌పై పరిశీలన జరపాలని కోరుతూ పాకిస్తాన్ ప్రతిపాదనలేఖలో కొత్త విషయమేమీ లేదని వారి అభిప్రాయం

ఈసమయంలో పాకిస్తాన్ ఈ సమస్యను ఎందుకు లేవదీసున్నదో తమకర్థం కావడ లేదని వారన్నారు

మత విద్వేషాలను మరింత తీవ్రంగా రెచ్చగొట్టడమే పాక్ చర్యలక్ష్యమని వారు భావిస్తున్నారు

పాకిస్తాన్ చర్యవల్ల రష్యా వెలిబుచ్చిన భారతప్రభుత్వానికి తెలియవచ్చడం జరిగింది.

కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమన్న తమ దృక్పథాన్ని రష్యా ఎన్నోసార్లు ఖండితంగా ప్రకటించి ఉన్నది

ఈ ప్రాతిపదిక స్థితిలో వ్యతిరేకంగా వెళ్ళటువంటి తీర్మానాన్ని కాని రాజ్యమైనా భద్రతామండలిలో ప్రతిపాదించడమే జరిగితే రష్యా తనదృక్పథాన్ని పునః ప్రకటించి దానిని వ్యతిరేకించ గలదని అభిజ్ఞ వర్గాలవారు చెబుతున్నారు

"వ్యవహారాలన్నింటిలోనూ దేశాలు చిక్కుపడ్డట్లు ఇండియాను ఇరకాటంలో పెట్టడానికి కాశ్మీర్ సమస్యను భద్రతామండలిలో లేవనెత్తుతున్నారని ఇక్కడి పరిశీలకులు గమనించారు కాశ్మీర్‌పై ఇండియా వైఖరికి వ్యతిరేకంగా బిటన్ అమెరికాలతో సహా పశ్చిమజాతులు తీర్మానాలు తెచ్చినప్పుడల్లా రష్యా వాటిని వీటో చేస్తూ వచ్చింది

ఇండొనీషియాలోని బ్రిటిష్ వాణిజ్యసంస్థలకు రక్షణ

జకార్తా, జనవరి 24 (రాయిటర్)

ఇండొనీషియాలోని బ్రిటిష్ వాణిజ్య సంస్థలను కార్మిక సంఘాలు స్వాధీనం చేసుకోకుండా చూడమని ఇండొనీషియా అధ్యక్షులు సుకర్నో పోలీసులకు, సైన్యాలకు ఆజ్ఞలు జారీ చేశారు.

గత సెప్టెంబరులో అల్లరిమూకలు జకార్తాలోని బ్రిటిష్ రాయబారి కార్యాలయాన్ని ధ్వంసంచేసి తగులబెట్టిన తరువాత తాను జారీ చేసిన ఆజ్ఞలను శిరసా వహించవలసిందిగా సుకర్నో వారిని ఆజ్ఞాపించారు

అధ్యక్షులు సుకర్నో ఆజ్ఞాపించినప్పుడు మిన్నకుండాయి చివరకు ఇతరులెవ్వరు బ్రిటిష్ వాణిజ్యసంస్థలను స్వాధీనం చేసుకోకూడదని ఆ ఆజ్ఞలో పేర్కొన్నారు.

రాష్ట్రమంత్రివర్గ విస్తరణకై కేంద్ర నాయకులతో చర్చలు ప్రస్తుతానికి వాయిదా

ఫిబ్రవరి మొదటి వారంలో ముఖ్యమంత్రి తిరిగి ఢిల్లీ వెళ్ళగల సూచన

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ జనవరి 24

శ్రీ పళ్ళం రాజు మృతివల్ల ఏర్పడిన ఖాళీలో కొత్త మంత్రిని నియమించే విషయంలో అగ్రనాయకులతో సంప్రతింపులు జరపడానికి ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా లేదనే శ్రీ సంజీవరెడ్డి అభిప్రాయపడుతున్నట్టుతోస్తున్నది.

వాతావరణం అనుకూలంగా లేకపోవడానికి ప్రధాని అనారోగ్యం కొంత శ్రీ కామరాజ్ కార్యభారం కొంత కారణాలు

శ్రీ సంజీవరెడ్డి పైగ్రేటు పర్యటన కార్యక్రమంపై గత అయిదు రోజులుగా ఇక్కడ ఉన్నారు. జనవరి 26 నాటికి రాష్ట్ర రాజధానికి చేరుకోవడానికి ఆయన నిన్న పాయంత్రమేఇక్కడినుండి రైలులో బయల్దేరారు,

ఫిబ్రవరి మొదటివారం తిరిగి ఇక్కడికి వచ్చినప్పుడు కేంద్ర నాయకత్వంతో ఆయన ఈవిషయాన్ని గూర్చి ప్రస్తావించగలరని ఇక్కడ భావిస్తున్నారు.

నిజామాబాద్ ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి

నిజామాబాద్, జనవరి 24

నిజామాబాద్ సిటీ కమ్యూనిస్టు కమిటీ సమావేశం యీ నెల 20వ తేదీన జరిగింది మత సంబంధమైన నినాదాలు చేస్తూ హిందూ మహాసభ చిన్న ఊరేగింపును పాగించటంవల్ల ఏర్పడ్డ పరిస్థితిని సమావేశం పరిశీలించింది. ఈలాంటి చర్యలవల్ల కమ్యూనిస్టుపార్టీ తన తీవ్ర ఆందోళనను ప్రకటించింది.

జాతి సమైక్యతకోసం మత సంబంధమైన విభేదాలకు దూరంగా ఉండవలసిందిగా జిల్లా ప్రజలకు పార్టి విజ్ఞప్తి చేసింది. ఆతరువాత ఒక ప్రతినిధిబృందం ఎస్ పి కి కలుసుకుని వినతి పత్రము సమర్పించింది.

ఖుల్నాకు రావాలని పి.సి. సేన్‌కు పాక్ మంత్రి ఆహ్వానం

రావల్పిండి జనవరి 24 పిటిఐ

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి సి సేన్ తూర్పుపాకిస్తాన్‌లోని ఖుల్నాజిల్లాకు స్వయంగా వచ్చి చూడవచ్చునని పతిపాదనట మూలకంగా తాను ఇచ్చిన ఆహ్వానానికి తాను అప్పటికి కూడా కట్టుబడిఉన్నానని కేంద్రమంత్రి అనే ఖ్లీలో అధికారపార్టీ కార్యకర్త కమ్యూనికేషన్ల శాఖ మంత్రి సాబర్ ఖాన్ నేడిక్కడ పత్రికలలో పేర్కొన్నారు

గత పదిహేనురోజులుగా మతకల్లోలాలు జరుగుతున్న ఖుల్నాలో పర్యటన జరిపి విన్న ఇక్కడికి తిరిగివచ్చారు ఆ ప్రాంతంలో పరిస్థితి ఇప్పుడు ప్రశాంతగా ఉంది అని ఆయన అన్నారు శరణార్థులలో తరలాదాటుకున్న వారిలో 90 శాతం మంది తిరిగి స్వస్థానాలకు వెళ్ళిపోయారని కూడా ఆయన తెలిపారు.

పశ్చిమ బెంగాల్ మంత్రి 60 వేలమంది తూర్పు పాకిస్తాన్‌కు పారిపోయి వచ్చారని కూడా ఆయన తెలిపారు

ధాకా వారాయణగంజ్‌లలో జరిగిన వాయిలర్ విడుదలచేసిన తప్పుడు వార్తను ఖండించగా రేడియోకూడా ప్రసారం చేయడ విచారకరమని శ్రీ సాబర్ అన్నారు

"లవకుశ" ఉత్తమ చిత్రంగా ఎన్నిక

ఆంధ్రా ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ బ్యాలెట్ ఫలితాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ జనవరి 24

1963వ సంవత్సరపు ఫిలిం బ్యాలెట్ ఫలితాలను ఆంధ్రా ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ ప్రకటించింది

ఉత్తమ తలపచిత్రం "లవకుశ" ఉత్తమ దర్శకుడు ప్రత్యగాత్మ ఉత్తమ నటుడు-బాగేశ్వరరావు ఉత్తమ నటి-శ్రీమతి సావిత్రి ఉత్తమ సంగీత దర్శకుడు ఘంటసాల ఉత్తమ సహాయ నటుడు గుమ్మడి. ఉత్తమ సహాయనటి-కుమారి గిరిజ, ఉత్తమ హాస్యనటుడు-రేలంగి వెంకట్రామయ్య, ఉత్తమ రచయిత ఆత్రేయ, బేబీ పద్మిని మాస్టర్ భాగరాజ్‌లను బాలల నటులుగా ఎన్నుకున్నారు.

ఫిల్మ్ బ్యాలెట్ లను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించి పందుకు రావల్సింలోని వినీమా ప్రదర్శనశాలదనీ ప్రభావ కార్యదర్శి శ్రీ కుటుంబరావు అభినందించారు

కేంద్రమంత్రుల ప్రమాణ స్వీకారం

(1వ పేజీ తరువాయి)

సమక్షంలో మధ్యతరగతిలో చేరుతున్నారు

అంతేకాక మధ్యతరగతిలో తమ పునః ప్రవేశ కామరాజ్ పథకం అమలుద్వారా ఏర్పడినసహకారవాతావరణాన్ని కలుషితం చేయడ కూడా ఆయన విశ్వాసం

పునరాగమనానికి కామరాజ్ ఆమోదం

మారినపరిస్థితులలో శ్రీ శాస్త్రిమంత్రివర్గంలో పునః ప్రవేశించడం అన్ని విధాలా సమర్థనీయం. దీనికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఆమోదం కూడా నిర్దిష్టంగా లభించినది

పార్టీ కార్యక్రమాలు విధానాలను పక్రమంగా అర్థం చేసుకొని అమలుపరచడానికి వీలుగా పార్టీ పార్లిమెంటరీ సభతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలని ఆయన వమ్మకం

విధానసంబంధమైన అంశాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయన సహచరులు అడపాదడపా ప్లానింగ్ కమిషన్ సభ్యులతో చర్చలు జరుపుతూ ఉండాలని కూడా ఆయన అభిప్రాయం. పార్టుఫోలియో లేని మంత్రిగా శ్రీ శాస్త్రి మంత్రివర్గ ఉపసంఘాలలో పెక్కు వాటిల్లో స్థానం పొందవచ్చు.

"సోవియెట్ లాండ్" ఆధ్వర్యంలో బాలల చిత్రాల ప్రదర్శన

న్యూఢిల్లీ, జనవరి 24

భారతీయబాలలు చిత్రించినచిత్రాల ప్రదర్శన ఒకటి భారత ఉపాధ్యక్షుడు డాక్టర్ జాకీర్ హుస్సేన్ చే నేడు కొత్త ఢిల్లీలో ప్రారంభింపబడింది.

భారత-సోవియట్ మైత్రికి పాటుపడుతున్న పత్రిక "సోవియట్ లాండ్" యీ ప్రదర్శనను యేర్పాటుచేసింది. ఇందులో 160 చిత్రాలు ప్రదర్శింపబడ్డాయి. కలకత్తా, మద్రాసులలో కూడాయీ ప్రదర్శనలుపడుతుంది

జాంజిబార్ నూతన ప్రభుత్వానికి టాంగనీకా గుర్తింపు

దారుస్సలాము, జనవరి 24 (రాయిటర్)

జాంజిబార్ పీపుల్స్ రిపబ్లిక్, మాతన ప్రభుత్వాన్ని, టాంగనీకా గుర్తించిందని విదేశ వ్యవహారాల మంత్రి అస్కార్ కంబోనా నిన్న ప్రకటించారు.

శృంగేరి మఠాన్ని దేవాదాయశాఖ ఆధ్వర్యం క్రిందకు తేవడం అనుచితం

మైసూరు ప్రభుత్వ చర్యను ఖండిస్తూ విజయవాడ సభ తీర్మానం

విజయవాడ జనవరి 24

జగద్గురు శ్రీశ్రీశ్రీశృంగేరి పీఠపరమును అస్తులను, మైసూరు ప్రభుత్వమత ధర్మాదాయట్రస్టు 1962 చటము క్రింద స్వాధీనం చేసుకునే ప్రభుత్వయత్నమును విరమించుటకు నిన్నగా ధీవారులోని శ్రీ ధారాసత్యవారాయణ నివాసమున జరిగిన సమావేశం జరిగినది. సభకు వలువురు వేదశాస్త్ర పండితులు, విద్వదారిహాశాస్త్రులు, పురప్రముఖులు అస్తికులు చాలామంది విచ్చేసి వారు పత్రికలరిస్తూ ఇన్‌కంటాక్సు అనిస్టెంటు కమిషనరు శ్రీ పి. కామేశ్వరరావు అధ్యక్షతనహించారు వేదపఠనముతో శ్రీ జగద్గురు శంకర భగవత్పాదుల స్తవమలో సభప్రారంభమైనది శ్రీ మల్లశ్రీరామమూర్తి స్వాగతం పలికారు.

బహ్మవిద్యాలంకార శ్రీ ముదిగొండ వెంకటాశాస్త్రి ఉపన్యసిస్తూ దైవాంశ సంభూతులయిన భగవత్పాదులు లోక పరిరక్షణకు పవిత్ర శ్రీ శృంగేరి పీఠమును మైసూరు ప్రభుత్వము స్వాధీనం చేసుకొనుటకు యత్నించుట అన్యాయమని, ధర్మవిరుద్ధమని, ప్రభుత్వం ఆ ప్రయత్నమును విరమించుకోవలయునని విపులంగా చెప్పారు శ్రీయుతులు ముదిగొండ విశ్వయ్య శాస్త్రి, మద్దులపల్లి మాణిక్యశాస్త్రి కలగ ఆంజనేయశాస్త్రి టి రఘుబాబాచార్యులు శ్రీ శృంగేరీపీఠ మహిమను గూర్చి ప్రసంగించిరి

శ్రీ అదిశంకరుల మహామ్నాయ మహామఠాలనామసార ఆంధ్ర ద్రవిడ. కేర - కర్ణాటక దేశీయ ప్రభువులు ప్రజలు మాతమఠాలు- యావద్భారత

(మిగతా 6వ పేజీలో)

నెహ్రూ ఆరోగ్యాన్ని కోరుతూ రస్సెల్ ప్రభృతులసందేశాలు

(1వ పేజీ తరువాయి)

మూరూవ అత్కన్, బొత్తం రంధ్రం దగ్గర ఎర్రటి గులాబిపువ్వు - ప్రధాని ముంచి ఉత్సాహంగా ఉన్నట్టు కన్పించారు

ప్రధాని నేడు బహిరంగంగా బయటి రావడంవల్ల రిపబ్లిక్ దినోత్సవ విద్యాపానికి ఆయన తప్పక హాజరు కాగలరన్న విశ్వాసం ఏర్పడింది

ఫిబ్రవరి 1వ తేదీనప్రారంభమయ్యే లోకసభ తొలిరోజు సమావేశంలో ప్రధాని పాల్గొనవే సూచనలు లేవు అయితే ఆతరువాతజరిగేసమావేశాలలో అవసరాన్ని అనుకూలాన్ని బట్టి పాల్గొనగలరు

ప్రధాని శీఘ్రమే తొలుకొని పూర్ణారోగ్యవంతులు కావాలని కోరుతూ తత్వవేత్త బర్ట్రాండ్ రస్సెల్ సందేశం పంపారు

భారత దేశంలోనూ ప్రపంచ శాంతిసౌభాగ్యాలకు శ్రీ నెహ్రూగారాయన శ్రేయస్సుకు తన సందేశంలో పేర్కొన్నారు

"మీరు శీఘ్రగతిని కోలుకుంటున్నారని తెలిసి మనకు ఉపశమనం కలిగింది శక్తివంతమైన మీజీవితత్వంవల్ల లాభపడే సౌభాగ్యం భారతీయులకు లభిస్తున్నదుకు సంతోషం" అనిదలాయిలామా రిపబ్లిక్ అధ్యక్షుడు తన సందేశంలో పేర్కొన్నారు

500 మంది సందేశాలు పంపిన సందేశ మొకటి ఇండోర్ నుండి వచ్చింది.

లండన్‌లోని ఇంపీరియల్ సెంట్రల్ కాలేజి లెక్చరర్ పరోఫెసర్ పీటర్ బి మెడ్ ప్రధాని గృహానికివచ్చి విజిటర్ల పుస్తకంలో సందేశంవేశారు.

నేడు ప్రధాని నెహ్రూను కలుసుకున్న వారిలో కాశ్మీర్ పద రెరియా వత్ కూడా ఉన్నారు.

సూర్యాపేటలో బేసిక్ విద్యావారోత్సవాలు ప్రారంభం

సూర్యాపేట జనవరి 24 పిటిఐ)

స్థానిక ప్రభుత్వ బేసిక్ శిక్షణ పాఠశాలలో బేసిక్ విద్యా వారోత్సవాలకు మున్సిపల్ చైర్మన్ శ్రీ కె. శ్రీనివాసస్వామి యీ నెల 20వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

సంఘంలో ఉపాధ్యాయుని ప్రాముఖ్యాన్ని గూర్చి ఆయన ఉపన్యసించారు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎల్ పాండయ్య బేసిక్ విద్యా వారోత్సవాల ప్రాముఖ్యాన్ని గూర్చి మాట్లాడారు శ్రీ ఎన్. లింగయ్యకూడా ప్రసంగించారు శ్రీ కె వి సుబ్బారావు వందన సమర్పణ చేశారు,

జనవాణి

ఉపఎన్నికలు: కాంగ్రెసు అభ్యర్థులు

అయ్యా!

ఉపఎన్నికలకు కాంగ్రెసువారు తమ అభ్యర్థులను ముందే తీసుకొస్తే ప్రజాస్వామ్య సోపలిజం లో సమ్మకమున్న వారికి చాలా సిస్పృహ లేకపోతుంది. స్వామ్యవాదంలో వారి సత్యానికి ఏమాత్ర స్థానం లేదు. ఇదే కారణముచేత ఆంధ్రప్రభుత్వం గ్రామోద్యోగులకు వారిసత్వ ఉద్యోగహక్కు తీసివేసి దీక్షదా? కాని కాంగ్రెసువారు తీసే పని ఏమిటి? చనిపోయినవారి భార్యలను గాని పిల్లలనుగాని లేక నగర చుట్టములనుగాని ఉపఎన్నికలలో అభ్యర్థులుగా నిలబెట్టుట లేదా? ఈ మధ్యజరిగిన మైసూరు ఉపఎన్నికలో సోపలిస్టు పార్టీ అభ్యర్థి చనిపోయినప్పుడు అయన కుమారికు కాంగ్రెసు టిక్కెటు ఇచ్చారు ఉత్తర ప్రదేశ్‌లో చనిపోయిన కాంగ్రెసు సభ్యుని భార్యకు, యిప్పుడు కేరళ పాడులో జరిగే ఉప ఎన్నికకు చనిపోయిన కాంగ్రెసు సభ్యుని తమ్ముని టిక్కెటు ఇచ్చారు ఇది సోపలిజమా? ఇది పురోగమనమా? తిరోగమనమా? కొన్ని పత్రికలలో కాంగ్రెసువారు ఉపఎన్నికలలో యిది తమ పాలసీగా అగీకరించినట్టు వచ్చినది చనిపోయిన కాంగ్రెసు సభ్యులు దేశానికిగాని కాంగ్రెసుకు గాని తమ సర్వస్వం త్యాగం చేసినట యితే పాపం తరపున వారికుటుంబమువకు కొంత సహాయము చేయటం శ్రేయస్కరము కాని కాంగ్రెసీయా విధులలో వారి సత్యాన్ని తొడించుట రాజకీయ నిధికే పెద్దగొడ్డలిపెట్టు ఉద్యోగాలలో యీ వాడు ఏ విధంగా వారసత్వ హక్కులేదో అదే విధంగా రాజకీయాలలో ఆ మాటకే స్థానంలేదు ప్రజా సేవకునికి త్యాగశీలునికి మాత్రమే రాజకీయములలో స్థానమున్నది ప్రజలు అదే సత్యాన్నిపై నుదహరించిన ఎన్నికలలో కాంగ్రెసును ఓడించి ఋజువు చేశారు కనుక యిక మీదటనైనా కాంగ్రెసు వారు యీ సత్యాన్ని గమనించి రాజకీయ వాతావరణం కలుషితం చేయరని ఆశిస్తున్నాను.

విజయవాడ

హరి

* * *

మెటుపల్లికి నేరుగా బస్సుసర్వీసు అవసరం

అయ్యా!

కరీంనగర్ జిల్లాలోని పెద్ద కాలూకా కేంద్రాలలో మెటుపల్లి ఒకటి తరతరాలనుండి వెనుకబడియున్న ఈ కాలూకా పాంతం పోలిస్ చర్యతర్వాత మెట్టుపల్లి పట్టణ కాలూకా కేంద్రంగా నిర్మాణ పురోభివృద్ధి రెండుతున్నది. మెటుపల్లి పట్టణం కాలూకా కేంద్రమే కాకుండా వ్యాపార కేంద్రంకూడా ఈ ప్రాంతంనుండి హైదరాబాదు వరంగల్‌కి వెళ్ళాలన్న నిజామాబాద్ 45 మైళ్ళు లేదా జగిత్యాల (20మైళ్ళు) పోవలసియుంటుంది. అందుకు ఒకదినం ముందుగానే ప్రయాణమై నిజామాబాదుకో, జగిత్యాలకోచేరుకొని మర్నాడు అక్కడినుండి ప్రయాణం చేయవలసియుంటుంది ఇక్కడి ప్రజలకు కాలయాపనమే కాకుండ ఆయా బస్ లందుకొనుటకు ఎన్నో కష్ట చిక్కులు పెడొర్కొనవలసియుంటుంది.

ప్రస్తుతం హైదరాబాదునుండి నేరుగా జగిత్యాలకు, వేములవాడకు కొత్తపల్లికి ఎక్స్‌ప్రెస్ బస్సు నడిపించి అక్కడి ప్రజలకు ఎంతో సౌకర్యంచేక

వినియోగదారుల సహకార సంఘంలో అక్రమాలు

నిరసనగా ఇద్దరు డైరెక్టర్ల రాజీనామా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు జనవరి 24

అఖిల హైదరాబాదీ వినియోగదారుల సహకార సంఘం డైరెక్టర్ల బోర్డు మండి ఇద్దరు డైరెక్టర్లు రాజీనామా సమర్పించినట్టు తెలుస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగాను ఇతరరూపాలలో మూసహాయం చేయకపోవటానికి, వినియోగదారుల సహకార సంఘం నిర్వహణలో అక్రమాల వల్ల తొలి అయిదూపాలాలలో 60 వేల రూపాయలనష్టం వచ్చిందని వారిద్దరు మాజీజాబితా లేఖలో ఆరోపించారు

ఈ సంస్థ అనుసరించిన పలనిన పద్ధతి శ్రేయస్కరం ఇంత పెద్ద మొత్తం నష్టంరాగల అవకాశాలే లేవని పేర్కొంటూ విధులను దుర్వినియోగ పరచడం మాత్రమే కాక, ఇతర అక్రమాలు అనేకం జరుగుతున్నవని వారిద్దరు సహకార సంఘాల రిజిస్ట్రారుకు పంపిన రాజీనామా లేఖలో ఆరోపించారు

రు. 36 లక్షల దొంగ రవాణా సరకుల పట్టివేత

న్యూఢిల్లీ, జనవరి 24

1963 డిసెంబరులో కస్టమ్సు సుంకం తప్పించుకుంటూ దొంగతనంగా రవాణా అవుతున్న 36 85 లక్షల రూపాయల విలువగల సరుకులను కస్టమ్సు అధికారులు పట్టుకున్నారు. 1962 డిసెంబరులో అరికాస్తా పట్టుకున్న సరుకుల విలువ రూ 19,92 లక్షలు

1963 డిసెంబరులో కస్టమ్సు అధికారులు స్వాధీన పరచుకున్న జాబితాలో బంగారం విలువ రూ 11 80 లక్షలు 1962 డిసెంబరులో స్వాధీన పరచుకున్న బంగారం విలువ రూ 5.33 లక్షలు.

జనసామాన్య ధరల స్థిరీకరణకై కొత్త పథకం

న్యూఢిల్లీ, జనవరి 24

అవసరాల ధరలు పడిపోకుండా నివారించేందుకు ఉద్దేశించిన కొత్త పథకం కోసం ఇనుము సంబంధి అప్పాము, పశ్చిమ బెంగాలు పీపోరు, ఉత్తర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 89 కేంద్రాల మార్కెట్ల లోనూ, దాదాపు 800 ఆవశ్యక వస్తువుల కేంద్రాలలోనూ అవసరాల కొనుగోలు చెయ్యడానికి 96 సహకార సంఘాలు అవసరమైన వస్తువులు చేశాయి సహకార సంఘాలు ఇటువంటి వస్తువులు చెయ్యడం మూలంగానూ ఆవశ్యకంగల ఆ సంఘాలు రంగంలోకి వచ్చి ఇనుము కొనుగోలు చెయ్యడానికి సంసిద్ధంకావడం మూలంగానూ ప్రస్తుత సంవత్సరపు ఇనుము వంటకాలలో అవసరాల ధరలు స్థిరంగా ఉండడానికి కొంతవరకు కారణం కూడ కలిగిందని తెలుస్తున్నది.

దేశంలో ఉత్తరప్రాంతాలలో కొన్ని మార్కెట్లలో అవసరాల ధరలు కనిపిస్తున్నాయి. అయితే ఇవి స్థానికంగా తగ్గిన వందల్యాలలో సహకార సంఘాలు ఇందుకుకనిచ్చి ఇనుము కొనుగోలు చేశాయి.

దేశరక్షణకై ధైర్యంగా పోరాడిన సైనికులకు ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 24

ఈ గ్రామీణ పేర్కొనబడిన సైనిక, వైమానిక దళాలకు చెందిన అధికారులు, ఇతరులు పోలీదాలకు చెందిన ఉద్యోగులు భారత సరిహద్దులపై శత్రువులు దాడి జరిపినప్పుడు జరిగిన పోరాటాలలో అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించి వీరోచితంగా పోరాడారని ప్రశంసిస్తూ, సైనికదళ సిబ్బంది అధిపతి వైమానిక దళ సిబ్బంది అధిపతులు రక్షణ మంత్రి పదవి వేళలలో ప్రత్యేకంగా పేర్కొనడం జరిగిందని రక్షణ మంత్రిత్వశాఖ కేంద్రాలు ప్రకటనలో వెల్లడించింది వీరి పేర్లు భారత ప్రభుత్వ గెజెట్‌లో ప్రచురించవలసి దిగా రాష్ట్రపతి ఆదేశించడం కూడా జరిగింది

వారిపేరు ఇవి: సైన్యంలో ఇంజనీర్ శాఖకు చెందిన వెస్ట్ లిపిటెంట్ ఎన్ మాథుర్ (ఐ. సి. 3483) ఎ. కె. మెహతా కుటుంబానికి చెందిన 4 8871 పి. పి. సింగ్ మాన్‌సింగ్ పోరాటంలో వీరత్వం అలవరిచిన ఉద్యోగి సైనిక వైద్యదళానికి చెందిన 6790764 సహాయ సార్జెంట్ అప్పాటు గోపీచంద్ సిక్కు డివిజన్ లీడర్ జి పి సింగ్ 8362 (ఐ డి పి) సిక్కు డివిజన్ లీడర్ ఎస్ పి ప్రభుత్వ సైనిక వైద్యశాఖకు చెందిన సిక్కు డివిజన్ లీడర్ ఎస్ ఎ లిమ్ సి ఎల్ లిపి సి ఎల్ లిపి సి ఎల్ టాడ్ 5391 ఐ ఎ (పి) 3115616 సింగ్ అధికారి మొహిందర్ సింగ్.

పెకింగ్ విధానాన్ని మార్చగలిగితే ఫ్రాన్స్ పరిగణన పరిశీలనీయం

ఆర్. కె. నెహ్రూ వ్యాఖ్య

తెనిలా జనవరి 24 (ఎ యస్ ఎ)

కమ్యూనిస్టు చైనా ఫ్రాన్స్ గుర్తించిన పక్షంలో, చైనా విదేశాల విధానంలో మార్పు కొనితీసుకొనగలిగినపక్షంలో ఈ పరిగణన పార్టీ పరిశీలనీయం కాగలదని విశాఖపట్టణం పర్యటన సమావేశంలో పాల్గొంటున్న భారత ప్రతినిధి శ్రీ ఆర్ కె నెహ్రూ నిన్న ఇక్కడ ఎయస్ ఎ విలేకరితో అన్నారు

ఇది ఫ్రాన్స్ తనకు కానుగా నిర్ణయించుకోవలసిన విషయం కమ్యూనిస్టు చైనా మొట్ట మొదటగా గుర్తించిన దేశాలలో ఇండియా ఒకటి అయినందున చైనా ఇండియాపై దురాక్రమణ జరిపి భారత భూభాగాన్ని ఆక్రమించుకొన్నది చైనావల్ల మా దేశానికి నిర్వచించబడుతున్న ఇండియాలోను ప్రపంచంలోను శాంతికి భంగకరమైనదని భారత దేశం భావిస్తున్నదని శ్రీ ఆర్ కె. నెహ్రూ చెప్పారు

కళింగ బహుమతి విజేత శ్రీ గెరార్ పియల్ భారతదేశ సందర్శనం

న్యూఢిల్లీ జనవరి 24

అమెరికా దేశానికి చెందిన ప్రముఖ వైజ్ఞానిక జ్ఞానార్థ సైంటిఫిక్ అమెరికన్ అనే పత్రిక బహుమతి విజేత అయిన శ్రీ గెరార్డ్ పియల్ భారత దేశంలో 15 రోజుల పాటు పర్యటన నిమిత్తం ఈనెల 24వ తేదీన ఇక్కడకు వచ్చారు వైజ్ఞానిక విషయాలకు సంబంధించిన పత్రికలు ప్రచురించినందుకు ఆంతర్జాతీయ కళింగ బహుమతి 11వ విజేత గా అయిన లోగడ ఎన్నికయ్యారు శ్రీ గెరార్డ్ పియల్ భారత దేశంలో పర్యటించే సందర్భంలో 1964 జనవరి 27 నుంచి ఫిబ్రవరి 2 వ తేదీవరకు ఉదయపూర్‌లో జరిగే జగదీశ్ మహోత్సవాలకు 12వ సమావేశానికి కూడా హాజరవుతారు

ఈ బహుమతిని అయనకు అందజేసే నిమిత్తం 1964 ఫిబ్రవరి 6 వ తేదీన లోధి ఎస్టేట్‌లోని భారత అంతర్జాతీయ కేంద్రంలో బహుమతి ప్రదానోత్సవం ఏర్పాటు చేస్తారు.

"వివిధ భారతి"లో సినీతార నర్గీస్ కార్యక్రమ సమర్పణ

న్యూఢిల్లీ జనవరి 24

ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవ నాడు "మదోరంజనీ" అనే బహుళ ప్రచార పథకం ద్వారా వివిధ భారతి కార్యక్రమాన్ని సుప్రసిద్ధ సినీతార శ్రీమతి నర్గిస్ సమర్పిస్తారు ఈ కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల మధ్య వివిధ భారతి కేంద్రాలన్నిటి నుంచి వినవచ్చును

సినీతార ఆకాశవాణి వివిధ భారతి కార్యక్రమం సమర్పించడం ఇదే మొదటిసారి.

రిపబ్లిక్ దినోత్సవ విన్యాసం

ఆకాశవాణినుంచి ప్రత్యక్ష వ్యాఖ్యానం ప్రసారం

న్యూఢిల్లీ, జనవరి 24

ఈ నెల 26వ తేదీన భారత రాజధానిలో జరిగే రిపబ్లిక్ దినోత్సవ విన్యాసంపై ఇంగ్లీషు హిందీ భాషలలో ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం ఆరోజు ఉదయం 9 గం 15 నిమిషంచి ప్రసారంచేస్తుంది ఆకాశవాణి కేంద్రాలన్నీ యీ కార్యక్రమాన్ని రిలే చేస్తాయి

ఆరాటి రాత్రి 9 1/2 గంటలకు "భారతరజనికి" అనే శీర్షికతో ఒక కార్యక్రమం ప్రసారం చేయబడుతుంది. ఈ కార్యక్రమం తరువాత, సమర్పణ శ్రీ కె పి రంగాచారి ఆకాశవాణి కేంద్రాలన్నీ ఈ కార్యక్రమాన్ని రిలే చేస్తాయి.

ఎక్సైజు, కస్టమ్సుశాఖ ఆఫీసర్లకు, సిబ్బందికి బహుమతులు

రిపబ్లిక్ దినోత్సవంనాడు రాష్ట్రపతి బహూకరణ

న్యూఢిల్లీ, జనవరి 24

కేంద్ర ఎక్సైజు, కస్టమ్సు శాఖలకు చెందిన విశ్వాసాలు అధికారులు తమ విధి నిర్వహణలో కొన్ని వందల్యాలలో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. కొన్ని వందల్యాలలో పోలీసులు కూడా లెక్కచెయ్యకుండా వారు తమ విధి నిర్వహించవలసి వస్తుంది. ఈ విషయంలో పోలీసుల పరిస్థితి వేరు, వీరి పరిస్థితి వేరు.

ఈ శాఖకు చెందిన వివిధ ఉద్యోగులు చేసిన గణనీయమైన సేవకు ప్రభుత్వ పరిగణన అర్హం కలిగేలా చెయ్యడానికి 1962లో ఒక క్రొత్త పథకం రూపొందించారు

ప్రాంతాలకు లెక్కచెయ్యకుండా అసాధారణ పరిస్థితులలో తమ విధి నిర్వహించి ప్రశంసనీయమైన సేవచేసిన కేంద్ర ఎక్సైజు కస్టమ్సుశాఖ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలతో పాటు కొంత ధనం కూడా ఇవ్వాలని ప్రశంసనీయమైన సేవచేసినవారికి ప్రశంసా పత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు.

ఈ పథకం క్రింద, కేంద్ర ఎక్సైజు కస్టమ్సు శాఖకు చెందిన తొమ్మిదిమంది ఆఫీసరు ఉద్యోగులకు ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవంనాడు రాష్ట్రపతి బహుమతులను ప్రదానం చేస్తారు

ఈ బహుమతులు లభించిన ఉద్యోగులు చేసిన సేవను గురించిన వివరాలు భారత ప్రభుత్వ అసాధారణ గెజెట్లులో ప్రచురించారు ఈ తొమ్మిదిమందిలో మొదటి ఇద్దరకూ ప్రశంసా పత్రాలు లభించాయి మిగతా ఏడుగురు ఉద్యోగులకూ కొంతధనం కూడా ఇస్తారు.

నగరంలో సినిమాహాళ్ళ నిర్మాణానికి అనుమతి ఇచ్చే విధానం

హైదరాబాద్, జనవరి 24 (ఎ ఎన్.ఎస్)

ప్రాంతీయసంఘం చేసిన సిఫార్సును పరిశీలించిన మీదట రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ అధికారులకు నగరంలోని వివిధ ప్రాంతాలలో సినీ థియేటర్ల నిర్మాణం విషయంలో నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించ వలసిందని సలహా ఇచ్చింది. ప్రాంతీయ సంఘం నగర మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన విధులు, అధికారాలు, సమన్వయవిధానము ఆర్థిక సమస్యలను పరిశీలించిన మీదట నగరంలోని వివిధ ప్రాంతాలలోని సినీ థియేటర్ల మధ్య దూరదూరంగా వుండాలని జనసమూహాలలోని బాటి సంఖ్య కొంత వరకు తగ్గేటట్లు చూడాలన్న అభిప్రాయాన్ని వెల్లడించింది

నగర కార్పొరేషన్ ఒక నిర్దిష్టమైన విధానాన్ని అవలంబించే వరకు థియేటర్ల విషయంలో తలెత్తిన పెక్కు సమస్యలు పరిష్కారం కాగలవని ప్రాంతీయ సంఘం తెలియ చేసింది.

మలాన్ జిల్లాలో (పాత రెసిడెన్సీ జిల్లా) ప్రాంతం చుట్టుప్రక్కలలో సినీ థియేటర్లను నిర్మించదానికి అనుమతి కోరుతూ సమర్పించిన 10 దరఖాస్తులు ఇప్పుడు పరిశీలనలో వున్నవి.

అణ్వస్త్ర వ్యతిరేక శాస్త్రవేత్తల మహాసభ

న్యూఢిల్లీ, జనవరి 24 (పి టి ఐ.)

అణ్వస్త్రవ్యతిరేక శాస్త్రవేత్తల 14వ అంతర్జాతీయ మహాసభ ఈనెల 27 నుండి ఉదయపూర్ లో జరుగుతుంది.

"పగ్‌వాష్" అనే పేరిట ఈ ఉద్యమాన్ని 1954లో బెర్ట్రాండ్ రస్సెల్ ప్రారంభించారు అణ్వస్త్రాలవల్ల కలిగే దారుణ విపరీతాన్ని ప్రజలకు విశదం చేయడమే ఈ ఉద్యమం లక్ష్యం.

అలీన రాజ్యాలసభ, ఆసియా ఆఫ్రికాదేశాల సమావేశం రెండికి సింహళం సుముఖత

పరస్పర సంఘర్షణేదీలేదని శ్రీమతి సిరిమావో అభిప్రాయం

కొలంబో జనవరి 24 (పి టి ఐ)

సింహళ ప్రభుత్వానికి సంబంధించినంతవరకు అలీన రాజ్యాల సభలో పాల్గొనడానికి ఆసియా ఆఫ్రికా రాజ్యాల సభలో పాల్గొనడానికి మధ్య సంఘర్షణేమీ లేదని సింహళ ప్రధాని సిరిమావో బండార్ నాయకే నిన్న అన్నారు.

"ఎందుకు అంటే ఈ రెండు సమావేశాల ప్రయోజనం, లక్ష్యం ఒకే రీతిగా ఉన్నాయి" అని ఆమె అన్నారు.

మన కిరోగారు తన సమయంలో ప్రెసిడెంట్ కెనెడీతో కలిసి కాముసూచి చిహ్నాలను ఈ సమయంలో పరస్పరం మార్చుకున్నారు అంతర్జాతీయ విధానాలను పరిశీలించడానికి ఇదే నిర్దిష్ట సమయం

ఆ సమావేశ నిర్ణయాలు ఖరారు సమర్పణపై ఇంకా పాల్గొనడం ప్రగతి గురించి అన్ని రూపాలలో ఉన్న వలసిన్నాన్ని రూపొందించాలి, గుర్తించి ప్రపంచ శాంతి సుస్థిరత కోసం చేయవలసిన కృషి గురించి పరిశీలించడం జరుగుతుంది

ఇటువంటి విస్తృత సమస్యలు చాలా ముఖ్యమైనవి అయినప్పటికీ నిర్దిష్ట విధానాల పరిష్కారాని కీలుగా ఆసియా ఆఫ్రికా దేశాలు లేదా కేవలం ఆసియా దేశాలు కలసి జరిపే ప్రాంతీయ సమావేశాలలో కూడా సింహళ ప్రభుత్వానికి తన శక్తి మంతమైనదని కూడా అవసరమేనని అమె అన్నారు.

చైనా విధానాలకు ఆఫ్రికాలో తావులేదు

నైజీరియా పత్రిక వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 24

"ఆఫ్రికనులకు కావలసినది ఆహారం. విద్య వ్యాధులనుంచి విముక్తి తుపాకులు, బాంబులు, బాంబులూ వారి కవసరం లేదు" అని నైజీరియాలోని "డెయిలీ టైమ్సు" పత్రిక చౌ ఎన్-లై ఆఫ్రికా పర్యటనను గురించి వ్రాసిన ఒక వ్యాసంలో పేర్కొన్నది.

పడుగుదేశాల సముద్ధరణ కోసమే కాను పుడమిమీద అవతరించానని డబ్బాలు పలుకుతూ చౌ ఎన్-లై ప్రపంచాన్ని మోసం చేస్తున్నాడనీ, పోలిస్తే విప్లవం కాదిక వ్యాపారులు పని పట్టి చక్కపోతే పాశ్చాత్యులు ఆఫ్రికాను కబళించేస్తారని చౌ ఎన్-లై ప్రగల్భాలు పలుకుతున్నాడని కూడా ఆ వ్యాసంలో తెలియ చేయబడింది.

ఆ పత్రిక యిలా వ్రాసింది: "ఆఫ్రికా దేశాలన్నీయు సమస్త అవసరాలకూ కావలసిన పక్షాన పడ్డతులు అవసరంలేదన్న సత్యాన్ని చౌఎన్ లై గ్రహించడానికి తగిన అవకాశం కల్పించి వుండవల్సింది ప్రాచీన వర్గభేదాలను విస్మరించి అందరికీ సమానావకాశాలు కల్పించడానికి చైనా కొనసాగిన విప్లవం అవసరమైంది. ఆఫ్రికా దేశాలలో వర్గభేదాలు ఎప్పుడో అంతరించి పోయాయి ప్రాంచి పాలన నుంచి విముక్తి పొందడానికి అల్జీరియాను సాయుధ సంఘర్షణ అవసరమైతే దహోమియన్‌కు అవసరంలేదు కెన్యావారు రహస్యఉద్యమం నిర్వహించడం అవసరమైతే చౌఎన్-లైకు అతిశయించిన సమతావాదానికి పాయుధ సంఘర్షణ అవసరంలేదు. చౌఎన్-లైకు తెల్సుకోవల్సిన దిది.

జాతీయంచేసిన సంస్థలకు నష్టపరిహారం చెల్లింపు సమస్య

మూడవపక్షం జోక్యాన్ని కోరరాదని జర్మనీకి ఇండియా లేఖ

న్యూఢిల్లీ, జనవరి 24

విదేశీ సంస్థను చేసినైనా జాతీయం చేసినప్పుడు దానికి పరిహారం చెల్లించే విషయంలో ఇదివరకు ఇండియాకు మంచి రికార్డ్ ఉన్నదని ఇకముందు కూడా అదే రికార్డ్‌ను కొనసాగించ గలదని భారత ప్రభుత్వం పశ్చిమ జర్మనీకి తెలియ పరిచినది

ఈ గత రికార్డ్ దృష్ట్యా పశ్చిమ జర్మనీ పెట్టుబడులు కల ఏదేని సంస్థను భారత ప్రభుత్వం జాతీయంచేసిన పక్షంలో ఇవ్వజూపే నష్టపరిహారంపై పక్షపాతరహితంగా జేదనుకొన్నప్పుడు పరిహారము ఎంతవుండాలనే విషయాన్ని మూడవ పక్షం నిర్ణయించి వదలాలని పట్టుదల వహించకూడదని భారత ప్రభుత్వం పశ్చిమ జర్మనీని కోరినట్టు ఒక అధికార ప్రతినిధి చెప్పారు

జర్మన్ సంస్థలు భారత దేశంలో పెట్టుబడులు పెట్టదలచాయని, అందుకు జర్మన్ ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తున్నదని అయితే అటువంటి పెట్టుబడులు కలిగిన ఏదేనివ సంస్థను జాతీయం చేయడం జరిగితే అప్పుడు భారత ప్రభుత్వం ఇవ్వజూపే నష్టపరిహారం పక్షపాతరహితంగా లేకపోతే అ అంశాన్ని మూడవపక్షం వద్ద స్కాలాలని వదలాలని ఇదివరకు జర్మనీ మాచించినది.

గ్రామనాయకులంతా భావి ప్రధానులే

ఎస్. కె డే ప్రకటన

ఉదయపూర్, జనవరి 23 (పి టి ఐ)

ప్రధాన మంత్రి పదవిని చేపట్టడానికి దేశంలో పదవేలమంది పంచాయతీ నాయకులున్నారని సామాజికాభివృద్ధి సహకారశాఖల కేంద్రమంత్రి శ్రీ ఎస్ కె డే అన్నారు

"పంచాయతీ రాజ్"పై మూడు రోజులపాటు జరిగే చర్చాగోష్ఠిని ప్రారంభిస్తూ నెహ్రూ తరువాత ప్రధానమంత్రి పదవి ఎవరు? అనే ప్రశ్నకు ఏదో ఒకరోజున మనం సమాధానం చెప్పాలి

శ్రీ నెహ్రూ శక్తి సామర్థ్యాలను మనం వర్ణించగా వినియోగించుకోలేక పోయామ అని ఆయన అన్నారు

"పంచాయతీరాజ్"పై శ్రీ నెహ్రూ అనేక సమయాలలో వ్యక్తపరిచిన శ్రద్ధ ప్రాధాన్యతలను మన సమర్థవంతంగాను పర్యవసానంగాను నిర్వహించాలి అని శ్రీ డే చెప్పారు.

ఈ పంచాయతీరాజ్ సంస్థలన్నీ కూడా ప్రధాన మంత్రికి, ప్రభుత్వానికి జాబాను అని శ్రీ డే అన్నారు

అనమసముద్రం ఆనకట్ట పథకానికి ఏ. సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం

నెల్లూరు జనవరి 23 (పి టి ఐ)

నెల్లూరుజిల్లా, ఆత్మకూర్ తాలూకాలోని వీర పేరుపాడుపై నిర్మించ సంకల్పించిన అనమసముద్రం ఆనకట్ట పథకానికి రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి నేడు ప్రారంభోత్సవ చేశారు

ఈ ఆనకట్ట పొడవు 280 అడుగుల మేర అవసరించవుటుంది దీని కుడివైపున ఒక మైలు మేరకాలువను తవ్వుతారు

ఈ పథకం అమలు పూర్తి అయినవాడు అదనంగా వందల ఎకరాల భూమి పారుదలకి వస్తుంది. ఈ నీళ్ళాటువల్ల అదనంగా 50 టన్నుల ఆహారధాన్యాలు పండగలవని అంచనా వేస్తున్నారు

కేంద్ర సమాచార ప్రసారశాఖల మాజీమంత్రి శ్రీ శ్రీ వెలాడ గోపాల రెడ్డి ఈ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించారు.

రాష్ట్రం నుండి నక్స్ వామికా ఎగుమతిద్వారా మారకద్రవ్య ఆర్జన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జనవరి 24

ఆంధ్రప్రదేశ్ అడవులలో సమృద్ధిగా లభించే "నక్స్ వామికా" అనే ఓషధి దేశానికి విదేశాలనుండి మారకద్రవ్యాన్ని సమృద్ధిగా సేకూర్చి పెడుతున్నది.

దశమ వార్షికోత్సవం జరుపుకొన్న బయోలజికల్ ప్రాడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థవారు ఈ గింజలతో "నక్స్ వామికా అల్కలాయిడ్స్" ను తయారుచేయడానికి పూనుకున్నారు.

ప్రస్తుతం వెలకు 750 కిలోల అల్కలాయిడ్‌ను విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు 4 వేల కిలోల అల్కలాయిడ్ ఎగుమతి ద్వారా 2 లక్షలు స్టర్లింగులు రూపంలో వచ్చిందని సంస్థ డైరెక్టరు శ్రీ పి. తిరుమలరావు తెలియజేశారు

ఇంగ్లాండ్ అనే బ్రిటన్ సంస్థతో కలసి ఈ సంస్థ అల్కలాయిడ్ ఉత్పత్తి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నది.

నగరానికి దక్షిణాన 8 మైళ్ల మార్గంలో గగన్ పహాడ్ వద్ద ఈ చెట్టు పెంచడానికి ఒక సౌకర్యే రియంను వేగవంతచినటు శ్రీ పి తిరుమలరావు తెలిపారు

ఈ సంస్థ దశమ వార్షికోత్సవాలను ముఖ్యమంత్రి శ్రీ శ్రీ యస్. నంజీవ రెడ్డి రేపు ప్రారంభిస్తారు ఆరోగ్య మంత్రి శ్రీ యస్. ఆర్. పి. నరసిమ్హారావు అధ్యక్షత వహిస్తారు.

ఇటలీకి చెందిన సంస్థ ప్రాకో ఇండస్ట్రియా కెమికల్‌కు వంటిది చివరి పుల్ల మోబ్రా కో, ఇ-పెల్లిర్ లా క్లాయిర్ తివర్ పూర్ ఇవాస్సా మెడికల్ లిమిటెడ్‌కు చెందిన యం. డి స్థితి కూడా రేపటి ఉత్సవాలలో పాల్గొంటారు.

ఇండియన్ బ్రాడ్ కాస్టింగ్‌శాఖ కృషికి ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 24 (పి టి ఐ)

దేశంలో వివిధ రంగాలలో జరుగుతున్న మార్పులను దృష్టిలో వుంచుకొని తదనుగుణంగా కార్యక్రమాలను ఉచితరీతిని తీర్చిదిద్దడంలో ఇండియన్ బ్రాడ్ కాస్టింగ్ శాఖ పాటించిన కృషి శ్లాఘనీయమైనదని ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ జనరల్ శ్రీ బి వి కట్ నేడిక్కడ అన్నారు

వ్యవసాయ సమాచార ప్రసార విదగ్రుల్లో ప్రసంగిస్తూ ఆలిండియా రేడియో కార్యక్రమాలను నిర్ణయించే విధానంలో అనుసరిస్తున్న విశాల దృక్పథం పైన వివరాలు తెలియజేస్తూ అనేక భాషలలో ఎక్కువ మంది నిరక్షరాస్యులుగా ఉన్న సమాజానికి వివిధంగా సమాచారాలను అందిస్తున్నదని తెలియ చేశారు.

శీతలపవనాలవల్ల ఇరాన్‌లో 175 మంది మృతి

టెహరాన్ జనవరి 24 (ఎ యస్ ఎ)

ఇరాన్‌లో నిన్నటి వికారిత మైనశీతల పవనాల ఫలితం గా ఇప్పటివరకు 175 మంది దీనికి పైగా మరణించి ఉంటారని ఇక్కడి ఆ దిన సమాచారాలను బట్టి తెలుస్తున్నది

యుద్ధాల మూలంగా పెకింగ్‌ను ఫ్రాన్స్ గుర్తించడంలో ఆలస్యం

విదేశాంగమంత్రి మార్విల్ వివరణ

అండన్ జనవరి 24 (ఎ ఎ)

కొరియా, అల్జీరియాలలో పోరాటం లేకుండిన పక్షంలో ఫ్రాన్స్ కమ్యూనిస్టు చైనాను కాలాలాలం గుర్తించి ఉండేదని ఫ్రెంచి విదేశాంగ మంత్రి మారిస్ కాంటి మార్విల్ నిన్న చెప్పారు

పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించకపోవడానికి ఫ్రాన్స్ గెకొన్న నిర్ణయాలు కేవలం వారిలాలను పశ్చిమ యూరప్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో శ్రీ మార్విల్ తొలిసారిగా ప్రకటించారు

చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం స్థిరపడిన తర్వాత, ఆ ప్రభుత్వాన్ని గుర్తించవలసిన అవసరం ఫ్రాన్స్, ఇతర దేశాలకు ఎదురైనదనీ, అయితే కొంతకాలంలోగా కొరియా యుద్ధం చెలరేగడంతో ఫ్రాన్స్ చైనాకు వ్యతిరేకంగా పోరాడవలసి వచ్చిందనీ అందువల్ల ఈ సమస్యపై నిర్ణయం జాయిదా పడినదనీ ఆయన చెప్పారు కొరియా పోరాటం ముగిసిన తర్వాత, ఫ్రాన్స్ అల్జీరియా పోరాటంలో మునిగిపోయిందనీ అల్జీరియా జాతీయ వాదులకు చైనా సహాయం చేసినదనీ అందువల్ల ఈ సమస్య మరొకసారి వాయిదా వేయవలసి వచ్చిందనీ అల్జీరియా పోరాటం ముగిసిన తర్వాత, పెకింగ్ ప్రభుత్వంలో దౌత్య సంబంధాల స్థాపనకు గత సంవత్సరాలలో మాత్రప్రాయం నిర్ణయించినట్లు మార్విల్ చెప్పారు

సీతాఫలమండి ప్రాంతాలలో మంచినీటి సరఫరాకు లక్ష రూపాయలు మంజూరు

స్థాయి సంఘ నిర్ణయానికి నగర కార్పొరేషన్ ఆమోదం

హైదరాబాద్, జనవరి 24 (ఎ. ఎస్ ఎస్.)

సీతాఫలమండిలోను, ఇతర పరిసర ప్రాంతాలలోను మంచినీటి సరఫరా ఏర్పాట్ల అభివృద్ధి పథకం అమలు పరచడానికి నగర మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కృషి చేస్తున్నారు మున్సిపల్ స్థాయి సంఘం ఈ పథకం అమలుకు హైదరాబాద్ డివిజన్ నిధులను రూ 1,19 37లక్షల మొత్తాన్ని మంజూరు చేసింది నగర మున్సిపల్ కార్పొరేషన్ స్థాయి సంఘం చేసిన ఈ నిర్ణయాన్ని ఆమోదించింది.

అశోక మెహతాపై చర్య తీసుకోవడంవల్ల పార్టీలో చీలికలు రాలు

పి.ఎస్.పి. ప్రధాన కార్యదర్శి ప్రేమ్ భాసిన్ వివరణ

పాట్నా జనవరి 24 (పి టి ఐ)

శ్రీ అశోక మెహతాపై పార్టీ జాతీయ కార్యవర్గం సమర్పించిన తీర్మానాలను తిరుగుబాటుగల పీపుల్స్ పార్టీ వర్గం తీవ్రత వచ్చే అవకాశం ఉన్నందున శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రజా సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ భాసిన్ అన్నారు

కాంగ్రెస్‌లోని తన స్నేహితులు దక్షతులో ఎస్ పి పి తన పేరు హితులు సహకారంతో పార్టీ నిర్మాణ కాంగ్రెస్‌తో కలపాలని శ్రీ అశోక్ మెహతా తీసుకున్న నిర్ణయం ఉద్రేకాన్ని కలిగించి ఎస్ పి పి కలదని పత్రికా ప్రతినిధులకు శ్రీ భాసిన్ తెల్పారు

పార్టీ విధానాలకు సంబంధించిన సమస్యలను తమ వ్యక్తిగతాభిప్రాయాలను వెలువరించగల శక్తిని పార్టీ వర్గం కలిగి కలదని కూడా ఆయన అన్నారు.

ప్రజాశక్తి సమితిలో పదవిని త్యజించడంతో కాంగ్రెస్‌లో ఎస్.ఎస్ పి విలీనపరిచే తన విధానాన్ని శ్రీ అశోక్ మెహతా బహిరంగంగా ముడిపెట్టారు దీనివల్ల పార్టీకి రెండో రెండు మూలాలు మిగిలాయి. ఆయన విధానాలను అనుసరించడం లేక ఆయనతో పాటు ధాటు తెంపుచేసుకోవటం అని శ్రీ భాసిన్ అన్నారు

సంగమేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య అన్నసత్రం కమిటీ ఎన్నిక

వందిగొట్టూరు జనవరి 24

వందిగొట్టూరు కాలాలో పవిత్రమైన సంగమేశ్వర క్షేత్రంలో నడుపబడుతున్న ఆర్యవైశ్య అన్నసత్రం కమిటీ ఎన్నికలు. స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగాయి.

శ్రీ ఓబుగారి బాగయ్యశెట్టి అధ్యక్షులు వందిగొట్టూరు శ్రీ పిచ్చిశెట్టి బాగయ్యశెట్టి ఉపాధ్యక్షులు పాతకోట శ్రీ అరవేటి కృష్ణమూర్తిశెట్టి కార్యదర్శి వందిగొట్టూరు శ్రీ మూరి రామచంద్రయ్యశెట్టి సహాయ కార్యదర్శి అత్మకూరు. శ్రీ ఇప్పాల వెంకటరత్నయ్యశెట్టి, కోశాధికారి వందిగొట్టూరు

కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు ఎం కృష్ణమూర్తిశెట్టి, గంగాపురం, ఎం హనుమయ్యశెట్టి గంగాపురం, ఎం. వెంకటసుబ్బయ్యశెట్టి, గంగాపురం; ఓ రామయ్యశెట్టి కొడిదెల ఆ వెంగయ్యశెట్టి కొడిదల ఎం. సుబ్బరాయుడుశెట్టి దూన్నులు ఓ అప్పారాయుడుశెట్టి ముచ్చుకుంటి ఏ చిన్న వరపి హాయ్యశెట్టి వందిగొట్టూరు టి రామయ్యశెట్టి కరిపేవ. ఎం బాలకృష్ణయ్యశెట్టి యల్లాల. కె. అక్కయ్యశెట్టి అత్మకూరు, ఎ హనుమంతయ్యశెట్టి పాతకోట. ఎల్ చిన్న వెంకట్రామయ్యశెట్టి పాతకోట. ఎం వెంకటసుబ్బయ్యశెట్టి పాతకోట.

గతమూడు సంవత్సరములుగా మండి అధ్యక్షులుగా వ్యవహరించిన శ్రీ కట్ట చిన్న వరపి హాయ్యశెట్టి ప్రశంసనీయుడు

కాలాన్నపు శివరాత్రికి సంగమేశ్వర క్షేత్రములో ఎక్కువ పాత్రత్యక్షం అయిన సన్నివేశములను పడుపుటకు నిశ్చయించిరి

హైదరాబాదు జిల్లా హిందీప్రచారక మండలి

హైదరాబాద్ జనవరి 24

గవర్నమెంటు మున్సిపల్ హైస్కూలులో 22వ తేదీన హైదరాబాదు జిల్లా హిందీప్రచారక మండలి వార్షిక సమావేశం శ్రీ మరుగుమాదన్ తత్ అధ్యక్షతను జరిగినది ప్రచారక మండలి కార్యదర్శి శ్రీ ఎల్ బలరామి రెడ్డిగారు 1963 జాతీయ వివేదికను, ఆదాయవ్యయ వివరాలను చదివారు.

దక్షిణభారత హిందీ ప్రచారసభ—ఆంధ్రప్రదేశ్ ప

సంజీవయ్య రాజ్యసభకు ఎన్నిక కాగల సూచన

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
న్యూఢిల్లీ జనవరి 24

కేంద్రమంత్రిగా నియమితులైన శ్రీ దామోదరం సంజీవయ్య రాజ్యసభ సభ్యులుగా ఎన్నిక కాగలరన్న విషయం నిర్ణయమైపోయింది ఏప్రిల్ 2వ తేదీన ఆయన రాజ్యసభ సభ్యుడుగా ప్రమాణస్వీకారం చేస్తారు

శాసనసభలో సభ్యుడుగానీ వ్యక్తి మంత్రిగా నియమితులై ఆరు నెలలలోగా శాసనసభ సభ్యుడుగా ఎన్నిక కావడం అవసరం కాబట్టి ఈ ఏర్పాటు జరిగింది

ఆంధ్రప్రదేశ్ లో లోక్ సభస్థానాలకు ఉప ఎన్నికలు జరగవలసినవేవీ లేవు.

రాజ్యసభకు రెండేళ్ళ కొకసారి జరిగే ఎన్నికలు ఈ సంవత్సరం జరగవలసి ఉన్నాయి ఆంధ్ర సభ్యులలో ఆరుగురి సభ్యత్వపు గడువు వెల్లడవ దువల్ల వీరిని మన్నారు అందుచేత శ్రీ సంజీవయ్య రాజ్యసభకు ఎన్నికకాగలరన్న విషయం స్పష్టమైపోయింది.

రాజ్యసభ సభ్యులుగా వెళ్ళదానికి ముందు ఆయన తన అనుచరుడు సభ్యత్వాన్ని వదలుకొనే మాదవలు వచ్చాయి కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికైన తరువాత కూడా శ్రీ సంజీవయ్య అసెంబ్లీ సభ్యులుగా ఉన్నారు.

కాకినాడ వ్యాయామ పోటీల ఫలితాలు

(ఆంధ్రభూమి విశేషం)
కాకినాడ, జనవరి 24

పౌరులు ఆయోజించిన క్రీడల సందర్భంలో యీ నెల 18, 19 తేదీలలో వ్యాయామ ప్రదర్శనల, పోటీలు జరిగాయి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి యీ పోటీలలో పాల్గొన్నారు

శ్రీ అల్లా జగన్నాథరావు మొదటిరోజు ఉత్సవాలకు అధ్యక్షత వహించారు ముగ్గురు మేయర్ కమిషనర్ శ్రీ రామకృష్ణయ్య కౌంటరు యీ పోటీలను ప్రారంభోత్సవం చేశారు. రెండవరోజు ఉత్సవాలకు ముగ్గురు మేయర్ శ్రీ ఎస్ అప్పారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఆర్. సీతారామయ్య బాయుడు నివేదిక సమర్పించారు సంయుక్త కార్యదర్శి శ్రీ డి. గజేంద్రరావు వందనసమర్పణ చేశారు. అన్ని తరగతి పోటీలలో విజయం పొందినవారికి బహుమతులు పంచి పెట్టారు

తూర్పుగోదావరి వెయిట్ లిఫ్టింగ్

వెయిట్స్:- మొదటి బహుమతి, ఎస్. సూర్యారావు పామర్రుకోట, రెండవ బహుమతి వై వీరరాజు రాజమండ్రి

బాంటమ్ వెయిట్స్:- 1) కె వెంకటరాజు, పామర్రుకోట 2) బి. గోపాలకృష్ణ పామర్రుకోట

ఫెదర్ వెయిట్ ; 1 కె కృష్ణారావు కాకినాడ, 2 ఎస్. వెంకటేశ్వర్లు కాకినాడ

లైట్ వెయిట్ ; 1 ఎస్ సత్యనారాయణమూర్తి, కాకినాడ, 2 ఎస్ అప్పారావు పామర్రుకోట

మిడిల్ వెయిట్ : 1 ఎం ముక్కంటేశ్వరరావు రాజారావు 2 యం రామకృష్ణ కాకినాడ

లైట్ హెవీవెయిట్ జి అప్పారావు కాకినాడ

మిడిల్ హెవీవెయిట్ 1 పి. ఎస్. నరసింహరావు రాజమండ్రి 2 డి. రామారావు కాకినాడ.

శ్రీ ఎస్. సత్యనారాయణమూర్తి (కాకినాడ) కరీర సౌష్టవ పోటీలు "1964 గౌతమి శ్రీ" బిరుదు ప్రదానం చేశారు.

రాష్ట్ర వెయిట్ లిఫ్టింగు పోటీల ఫలితాలు

వెయిట్స్ (1) ఎస్ సూర్యారావు పామర్రుకోట ప్రథమ బహుమతి 2 ఎస్ నరయ్య కాకినాడ ద్వితీయ బహుమతి

బాంటమ్ వెయిట్స్:(1) వై రామస్వామి విజయవాడ (2) కె వెంకటాచలం పామర్రుకోట

ఫెదర్ వెయిట్: కె రత్నాలరావు కాకినాడ 2 ఎం విశ్వనాథులు గుంటూరు

లైట్ వెయిట్ - 1) వి నరసింహారావు ప్రథమ బహుమతి కె ఆర్ మోహనరావు విజయవాడ

మిడిల్ వెయిట్ 1) ఆర్ సూర్యనారాయణ విజయనగరం 2) ముక్కంటేశ్వరరావు రాజారావు

లైట్ హెవీ వెయిట్:- 1) ఎం. సత్యనారాయణ రాజారావు, 2) జి వెంకటేశ్వరరావు కాకినాడ

మిడిల్ హెవీవెయిట్:- 1) కె రామారావు రాజమండ్రి 2) డి రామారావు కాకినాడ

హెవీవెయిట్ కె సుబ్బారావు

కాకినాడ సౌష్టవ ప్రదర్శనలలో శ్రీ రామారావుకు "1964 ఆంధ్ర శ్రీ" బిరుదు ప్రదానం చేశారు.

షేక్స్పియర్ నాటకాల ప్రదర్శన పద్ధతులలో శిక్షణ

లండన్ జనవరి 24

షేక్స్పియర్ మహోత్సవ అన్నసంస్థ స్ట్రాట్ ఫర్డ్ అపాన్ - ఆవన్ లో షేక్స్పియర్ 400వ జన్మదినోత్సవాల సందర్భంలో చాలా విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నవి వాటిలో ఒకటి షేక్స్పియర్ నాటకముల పద్ధతులలో శిక్షణ శిబిరం తీసుకోవలెనని జూలై 18 నుంచి 31 వరకూ జరిగే యీ శిక్షణలో కామన్ వెల్త్ దేశాలకు చెందిన నాటక కళ అధ్యాపకులూ అమెరికా ఉపాధ్యాయులూ పాల్గొంటారు బ్రిస్టల్ విశ్వవిద్యాలయం కాలూకు నాటక విభాగము ప్రధాన నిర్వాహకుడు జి డబ్ల్యు. విక్హామ్ బ్రిస్టల్ ఓల్డ్ విక్ ట్రస్టీ తరఫున ఈ శిక్షణను నిర్వహించుతారు

పీటర్ పార్ఫిట్ బొంబాయి చేరిక

బొంబాయి జనవరి 24 (పి టి ఐ) కారణ దేశంలో పర్యటిస్తున్న ఎఫ్ పి క్రికెట్ జట్టులో అస్వస్థులైన వారి స్థానంలో అగటూనికి పీటర్ పార్ఫిట్ లండన్ నుంచి విమానంలో నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

ఎఫ్ పి జట్టు మేనేజర్ శ్రీ డి జి కార్క్ కాంత క్రికెట్ బోర్డు సహాయ కార్యదర్శి శ్రీ పి డి కళ్యాణ్ కర్ పీటర్ కు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు



రాష్ట్ర క్రీడోత్సవాలకు ఈ నెల 28వ తేదీన ఫతేమైదాన్ స్టేడియంలో రెవెన్యూ మంత్రి సోర్ల్ కౌన్సిల్ అధ్యక్షుడు అయిన శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం

ట్రిపుల్ జంప్‌లో ఎమ్. సి. సుధాకర్ రెడ్డి కొత్త రికార్డు స్థాపించారు

తంతివార్తా సౌకర్యంలో నూతన శకం

సెకండ్‌కు 4లక్షల మాటలు ప్రసారంచేసే పద్ధతి

న్యూయార్క్ జనవరి 24 (ఎ పి.) తంతివార్తా సౌకర్యాల అభివృద్ధికి ఉద్దేశించిన సాధనాలను రేడియో కార్పొరేషన్ ఆఫ్ అమెరికా ఆర్. సి ఎ అనే సంస్థ నిన్న ప్రదర్శించింది ఆర్ సి ఎ అనుబంధ సంస్థ అయిన వార్తా సౌకర్యాల విభాగం అధ్యక్షుడు శ్రీ థామ్సన్ ఈ పరిణామం వార్తా సౌకర్యాల చరిత్రలో కొత్త మైలు రాయి అని అభివర్ణించారు

అరేళ్ళ పరిశోధన ఫలితంగా ఈ పద్ధతిని రూపొందించారు

ప్రస్తుతం అమలులోనున్న పద్ధతి ప్రకారం తంతివార్తాప్రసారం చేయడానికి కొన్ని కిందట ఒక సెకన్ కంటె ఎక్కువ కాలం పట్టేది

ఈ పద్ధతి ప్రకారం సెకన్‌కు 4 లక్షల పదాలను ప్రసారంచేయడం వీలు అవుతుంది

ఢిల్లీలో రిపబ్లిక్ దిన కవి సమ్మేళనం ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 24 (పి టి ఐ)

రిపబ్లిక్ దినోత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన హిందీకవి సమ్మేళనాలకు కేంద్ర విద్యామంత్రి శ్రీ యం సి ఛాగ్లా ప్రారంభోత్సవం జరిపారు

హిందీ భాషను సులభంగాను సరళంగాను చేయాలని ఆయన రచయితలకు కవులకు విజ్ఞప్తిచేశారు

సజీవ సమైక్యతను సాధించడంలో భాష అత్యంత ప్రభావమైన పాత్రను నిర్వహించగలదని ఆయన అన్నారు

గుడివాడలో పామర్రు భారతీ సన్మానసంఘం 13వ వార్షికోత్సవం

గుడివాడ జనవరి 24

గుడివాడలో పామర్రు భారతీసన్మాన సంఘం 13వ వార్షికోత్సవం జరిగింది సభకు సమ్రాట్ పురస్కారగ్రహీత శ్రీ శ్రీ రాం వీరబ్రహ్మేంద్ర అధ్యక్షత వహించారు శ్రీ కాశీనాథ్ రావు దైవప్రార్థన చేశారు

13వ వత్సరాలనుంచి భారతీసన్మాన సంఘం కవులకు పోత్సాహమిస్తున్నది ముగ్రసిద్ధులైన అనేక కవీశ్వరులకు ఈ సంఘం సన్మానంచేసింది ప్రజలకు ప్రభుత్వమును ఈ సంఘానికి తోడ్పడాలని అధ్యక్షులు ఉపన్యసించారు

శ్రీ కోగంటి దుర్గా మల్లిఖార్జున రావు కార్యదర్శి నివేదికను చదివారు శ్రీయుతులు ఏమగు తమ్మిరాజు భావి లాల గోపాలకృష్ణయ్య పై డిపాటి సుబ్బరామశాస్త్రి కాళోజి వారాయణరావు మందలపర్తి ఉపేంద్రశర్మ పూడలపట్టు శ్రీరాములురెడ్డి, పోతు కూచి పాండురావు అవుల గోపాల కృష్ణమూర్తి జి వెంకటస్వామ్యూల్, కొత్త భావయ్య చౌదరి, అవుల సాంబశివరావు బంగారు వెంకట నృసింహం జాస్తి వెంకటనరసయ్య వంటివారు పద్యములను శ్రీ ఆర్. యస్. అంజనేయులు చదివారు

శ్రీ కొండూరు శ్రీరాములు ప్రశస్త పద్యములను చదివారు. శ్రీయుతులు విన్నకోట మాధవరావు, వేదము రామప్రభువు కాళాని నరసింహారావు భారతీ సన్మాన సంఘం చేయుచున్న కృషిని గొనియాడారు శ్రీ డి ఎలీషా కాన్వగానంచేశారు.

రేడియో కార్యక్రమములో కవులందరి అవకాశ మొసంగవలసిందని అల్ ఇండియా రేడియో డైరెక్టర్ మకసార్ వ్యక్త పంపుతూ ప్రతి సంవత్సరము ఆర్థిక సహాయము చేయవలసిందని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వముల అభ్యర్థించారు.

రాబోవు సంవత్సరమునకు జాస్తి వెంకట నరసయ్యను అధ్యక్షునిగ కార్యదర్శిగా కోగంటి దుర్గామల్లి కార్యదర్శులుగా ఉపాధ్యక్షునిగ కొగంటి దుర్గామల్లి కార్యదర్శిగా కోగాధి వారిగ పి. రామమూర్తిని సహాయ కార్యదర్శిగ శ్రీ శ్రీరాం వీరబ్రహ్మకవి, కొత్తభావయ్య చౌదరి గుడిపూడి రాజేశ్వరిదేవి, షేక్ అలీలను పన్నుగుగ ఎన్నుకొన్నారు

శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జున రావు వందన సమర్పణ చేశారు యస్. రామమోహనరావు యస్ రామకృష్ణ అను విద్యార్థులు జనగణమన గేయం పాడారు.

సంగీత అకాడమీ వారు ఏర్పాటుచేసిన విందు రద్దు

హైదరాబాదు జనవరి 23

ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడమీ కార్యదర్శి ఇలా తెలియజేస్తున్నారు డచ్ కీలుబొమ్మలాట ప్రదర్శకుల బృందం వచ్చనందుకు ఈ నెల 26 తేదీ ఉదయానికి చేరుతున్న కారణంగా రేపటి రోజున సాయంత్రం 6 గంటలకు రవీంద్రభారతిలో ఏర్పాటు చేయబడిన విందు రద్దు చేయబడింది. ఈ సందర్భంగా కలిగిన ఇబ్బందికి అకాడమీ వారు చింతిస్తున్నారు. ఆహ్వానితులు దయా ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నారు.

శృంగేరీ మఠం

(2వ పేజీ తరువాయి)

భక్తుల సమక్షం దేవతార్చనగా శృంగేరీ పీఠాధిపతులకు మాత్రమే ఆ పీఠాస్థులు సమర్పించిరాగా కేవలం మైసూరు రాష్ట్ర పరిధి బంధించినవి కావు అట్టి భక్తుల కోరికలకు విరుద్ధంగా మైసూరు ప్రభుత్వము శృంగేరీ జగద్గురువు పీఠ పరిపాలను తమలో యత్నించుట అధర్మమని మైసూరు ప్రభుత్వంవారి హెచ్చరికలేమీ అవసరంలేని న్యాయ స్థానముల ద్వారా ప్రయత్నించుట కూడా విద్యుక్తమైయున్నదని మైసూరు ప్రభుత్వంవారి ఈ సభవారు తెలియజేస్తున్నారు

శ్రీ శృంగేరీ పరమము యొక్క స్థావర పుట్టుక అభివృద్ధి పాలనాయములు యావద్భారత దేశమునకూ గొప్ప ప్రయోజనమునకే సంబంధించినవి కనుక శ్రీ శృంగేరీ మఠము 1962 మైసూరు ప్రభుత్వమువారాయ సంస్థల చట్టము క్రిందకువారని స్పష్టముగా ప్రకటించి పలికినదిగా మైసూరు రాష్ట్రప్రభుత్వం వారిని ఈ సభ వారు కోరుచున్నారు అందుకు భిన్నముగా ప్రభుత్వము వారు జోక్యం తీసుకునే యెడల అది భారత రాజ్యాంగ చట్టములోని 25 26 సూత్రములకు విరుద్ధమని ఈ సభవారు తీర్మానించుచున్నారు

ధర్మాదాయ చట్టమును ఈ మఠమునకు వర్తింపజేయుట వలన సంస్థ యొక్క పవిత్రతకు ఆచార వ్యవహారములకు సాంప్రదాయములకు రక్షణకు సమాజిక ధర్మమునకు హానికలుగునని ప్రభుత్వంవారిని హెచ్చరించుచూ మైసూరు రాష్ట్రంలోని శ్రీ శృంగేరీ మఠమును రాజ్యాంగ చట్టములోని సెక్షను 1రూలు 1సెక్షను పరిధిని ఈ చట్టం వర్తింపు నుండి మినహాయించవలెనని మైసూరు రాష్ట్ర ప్రభుత్వం వారిని ఈ సభ వారు కోరుచున్నారు

ఈ తీర్మానములను మైసూరు ప్రభుత్వమునకు రాష్ట్రపతికి ప్రధానమంత్రికి పంపుటకు తీర్మానించడమైంది

అధ్యక్షులు శ్రీ శాస్త్రేశ్వరరావు ఈ ధర్మ కార్యక్రమములో మనమంతా దీనితో పనిచేయాలన్నారు

శ్రీ ముత్తైల శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు

కెన్నెత్ కాండాకు నెహ్రూ అభినందనలు

న్యూఢిల్లీ, జనవరి 23 (పి టి ఐ)

ప్రధాని నెహ్రూ ఉత్తర రొడీషియా ప్రప్రథమ ప్రధాని కెన్నెత్ కాండాకు ఒక సందేశం పంపుతూ కాండా జాతీయ కుడుగా గల యునైటెడ్ నేషనల్ ఇండిపెండెన్స్ పార్టీ జనరల్ ఎన్నికలలో అఖండమైన విజయంలభించినందుకు తన అభినందనలు తెలియజేశారు

వ్యవసాయ అభివృద్ధికి పారిశ్రామిక ప్రగతి అవసరం

తిరుపతి సభలో రాష్ట్రమంత్రి ఎం. ఎస్ లక్ష్మీనరసయ్య ప్రకటన

తిరుపతి, జనవరి 23 (పి టి ఐ)

సంప్రదాయసిద్ధమైన వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయవలసిన రాష్ట్రంలో పెక్కు పరిశ్రమలను నెలకొల్పవలసిన అవసరం మెండుగా వున్నదన్న అభిప్రాయాన్ని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం ఎస్ లక్ష్మీనరసయ్య కడిక్కడ వ్యక్తంచేసారు

వేడిక్కడ జరిగిన పరిశ్రమల శాఖ అధికారులు పరిశ్రమలు వాణిజ్య శాఖల డైరెక్టర్ల మహాసభను ఆయన ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా వ్యవసాయంమీద ఆధారపడివున్నా ప్రాంతంగా పేర్కొన్నారు రాష్ట్ర ఆర్థిక అభ్యున్నతిని పొందించడం ఒక్క వ్యవసాయం వల్ల సాధ్యంకాదని పరిశ్రమలు కూడ బాగా పెంపొందవలసిన అవసరం మెండుగా వున్నదని రాష్ట్ర మంత్రి డాక్టర్ ఎం.ఎస్ లక్ష్మీనరసయ్య తెలియజేసారు.

పబ్లిక్ రంగంలో పాలుగు భారీ ప్రాజెక్టులను నెలకొల్పేబాధ్యతను కేంద్ర ప్రభుత్వం స్వీకరించిందని అని సింథెటిక్ మందుల పరిశ్రమ, భారీ విద్యుత్పరికరాలు హిందుస్థాన్ మెషినరీటూల్స్ మిగ్ విమానాలకు సంబంధించిన ఎంజిన్స్ విక్ పరిశ్రమలకు చెందినవని ఆయన తెలిపారు. పైప్రాజెక్టు రంగంలో పెద్ద పరిశ్రమల కిందరెండు ప్లాస్టిక్ ఫ్యాక్టరీలువిశాఖపట్నంలో నిర్మాణ మవుతున్నాయన్నారు. ఇకముందు ప్రజలకు లాభం చేకూర్చుటకై గ్రామీణ ప్రాంతాలలోకి పరిశ్రమలను విస్తృతం చేయడానికై తగినంత శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పరిశ్రమల మంత్రి తెలిపారు

గ్రామీణ పారిశ్రామికీకరణ పద్ధతిని పరిశీలించేందుకు నల్లగొండ గుంటూరు, అనంతపుర జిల్లాలలో 3 పైలట్ ప్రాజెక్టులను ఏర్పాటుచేయడం జరిగిందని ఆయన తెలిపారు

చిత్తూరుజిల్లా పారిశ్రామిక ఎస్టేట్ల సంఘం తిరుపతి, చిత్తూరు పారిశ్రామిక ఎస్టేట్ల సంఘ సభ్యులను ఉద్దేశించి రాష్ట్ర పారిశ్రామిక మంత్రి డాక్టర్ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య ప్రసంగిస్తూ పారిశ్రామిక అభివృద్ధికి విద్యుచ్ఛక్తి అత్యంత ప్రధానమైనదని ఈ కారణాన విద్యుత్సరఫరాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంనుండి ఇతోధిక సహాయం అవసరమని ఆయన అన్నారు.

నైవేలీలో వందకోట్ల కిలోవాట్ గంటల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

మద్రాసు, జనవరి 24

నైవేలీ విద్యుత్ యంత్రాగార జనవరి 2 న తేదీనాటి మధ్యాహ్నం 3 గంటలకు వందకోట్ల కిలోవాట్ గంటల విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని పూర్తిచేసింది ఈ విద్యుత్ కేంద్రం సోవియట్ సహాయంతో నిర్మింపబడింది.

జాతి జాన్నత్యానికి చిహ్నాలు చేతిపరిశ్రమలు

ఇతోధిక పోత్సాహం అవసరమని మంత్రి లక్ష్మీనరసయ్య ప్రకటన

తిరుపతి జనవరి 24 (పి టి ఐ) కేవలం పారిశ్రామికదృష్టితోనే కాకుండా విదర్శనాలు అయిన ప్రాచీన కళలు అనే దృష్టితో చేతి పరిశ్రమలకు ఇతోధిక ప్రోత్సాహం అవసరమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ డాక్టర్ యం యస్ లక్ష్మీనరసయ్య నిన్న ఇక్కడ పత్కాశించారు

చేతిపరిశ్రమల రాష్ట్రస్థాయి బోర్డు సమావేశం సందర్భంగా ఏర్పాటైన తత్కాలిక స్థిరప్రదర్శనలో ప్రసంగిస్తూ, డాక్టర్ లక్ష్మీనరసయ్య పై విధంగా అన్నారు

చేతిపరిశ్రమల వస్తువులకు కాగా ప్రదేశం కలిగి తదానికి లాగ రాష్ట్రాన్నలా లన్నిటివద్ద ఎ పోరియంలు నెలకొల్పాలని ఆయన చెప్పారు.

దేవనకొండ విద్యామహాసభ

(ఆంధ్రభూమి విశేషం)
దేవనకొండ, జనవరి 24

దేవనకొండ సంస్థానాధీశుని ఉపాధ్యాయ పరిషత్తు ప్రథమ మహాసభ దేవనకొండ గ్రామంలో ఫిబ్రవరి 2వ తేదీన జరుగుతుంది ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పరిషత్తు అధ్యక్షులు శ్రీ డి. సత్యమూర్తి శర్మ మహాసభకు అధ్యక్షత వహిస్తారు. ఆదోని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పై. వెంకటసుబ్బయ్య మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు.

బొంబాయిలో విశ్రాంతికై కువైట్ రాజు పయనం

దమాస్కస్, జనవరి 24 (ఎ పి)

బొంబాయిలో విశ్రాంతి గైకొనే నిమిత్తం కువైట్ పరిపాలకుడు షేక్ అబ్దుల్లా సలీమ్ ఎల్ సబా ప్రత్యేక విమానంలో నిన్న బయలు దేరారని కువైట్ రేడియో ప్రకటించింది.

కువైట్, పర్షియా సింధుశాఖ ప్రాంతంలో మాసెపాపులకు ప్రసిద్ధిచెందిన ప్రదేశం.

షేక్ అబ్దుల్లా సలీమ్ ఎల్ సబా బొంబాయిలో ఎంతకాలం ఉండగలరనే విషయం రేడియో పేర్కొనలేదు. అయితే సలీం సమయంలో, యువరాజు ప్రధానమంత్రి అయిన షేక్ జాబేర్ సలీమ్ ఎల్ సబా ప్రభుత్వ బాధ్యతలను నిర్వహించగలరని రేడియో ప్రకటించింది

తటస్థరాజ్యాల సభ సన్నాహకసమితి ఏర్పాటు అవశ్యకత

అలీసాస్త్రీతో యుగస్లావ్ అధికారుల సమాలోచనలు

కైరో, జనవరి 23 (పి టి ఐ)

రెండవ బాండుంగ్ సభ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై ఘానా మాలీ దేశాలు యుగోస్లావియా-లతో ఏకాభిప్రాయం ప్రకటించడంవల్ల తటస్థ దేశాల రెండవ మహాసభ ఏర్పాటు చేయడానికి కృషి ప్రారంభమైంది.

తటస్థదేశాల మహాసభను ఏర్పాటు చేయడానికి ముందుకు ఎవరూ రాకపోవడంవల్ల మహాసభ ఏర్పాటు వెనుకబడి పోయింది

ఈ సందర్భాన్ని చూచి కైరో బాండుంగ్ పద్ధతి సభ సన్నాహకసంఘాన్ని ఏర్పాటు చేయడానికి, వివిధ దేశాలలో సంప్రదింపులు జరిపించి ది.

ఇరాక్ అధ్యక్షుడు ఆరిఫ్ తో కలిసి ప్రెసిడెంట్ జాబిర్ జారీచేసిన సంయుక్త ప్రకటనలో తటస్థ దేశాల మహాసభ సమర్థన ప్రస్తావన వచ్చింది

అలాగే యుగస్లావ్ రాయబారి, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీసాస్త్రీలో సమావేశమైనప్పుడు తటస్థ దేశాల మహాసభ సన్నాహక సమావేశాన్ని త్వరగా ఏర్పాటు చేయవలసిన అవసరతను గురించి చర్చించారు

భారతప్రతినిధివర్గానికి భాగ్లా నాయకత్వం

కాశ్మీర్ సమస్యపై భద్రతా మండలి చర్చ సమయంలో

న్యూఢిల్లీ జనవరి 24 (పి. టి. ఐ)

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి కాశ్మీర్ సమస్యపై చర్చకు సమావేశమైనప్పుడు భారత ప్రతినిధి వర్గానికి కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎమ్. సి. భాగ్లా నాయకత్వం వహిస్తారు.

కాశ్మీర్ లో "విదేశ పర్యటనా పర్యటనదేనటూ దానిపై చర్చఅవసరమని భద్రతామండలి వెంటనే సమావేశం కావాలని పాకిస్తాన్ కోరినది

భారత ప్రతినిధివర్గంలో ఈ దిగువ వారు సభ్యులుగా ఉంటారు శ్రీ ఎమ్. సి భాగ్లా ప్రతినిధి కాయకుడు. ప్రత్యామ్నాయప్రతినిధి శ్రీ వి ఎస్ ఝా (కామన్వెల్త్ కార్యదర్శి) సలహాదారు శ్రీ వి. ఎల్. శర్మ (ఢిల్లీ మండి వెడలారు) శ్రీ వి. ఎస్. చక్రవర్తి, శ్రీ పరేంద్ర సింగ్ (న్యూయార్క్‌లో ప్రతినిధి వర్గంలో చేరుతారు).

పసిఫిక్ లో రష్యారాకెట్ల ప్రయోగం

మాస్కో, జనవరి 24 (రాయిటర్) రోదసి కౌకలను అంతరిక్ష లోకి పంపించే రాకెట్లను పసిఫిక్ ప్రాంతంలోకి పోనియట్ యూనియన్ ప్రయోగించిందని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది

రాకెట్ ప్రయోగం విజయవంతంగా సాగిందనివివిధ స్థాయిలలోను సవ్యంగా పనిచేస్తోందని కూడా ప్రకటించింది.

ఢాకా నారాయణ్ గంజ్ లలో కర్ఫ్యూ కొనసాగింపు

ఢాకా, జనవరి 24 (పి టి ఐ)

ఢాకా, నారాయణ్ గంజ్‌లలోను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోను నిన్న కూడా పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నదని పేడు జారీచేసిన అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

ఢాకాలో సాయంత్రం 6 గంటల నుండి ఉదయం 9 వరకు రోజు కూడా కర్ఫ్యూ కొనసాగుతుంది.

నేషనల్ డెమోక్రటిక్ పార్టీ ప్రతిపాదన

స్వతంత్రపార్టీ బెంగుళూరుసభలో పరిశీలిస్తుందని మసానీ ప్రకటన

బొంబాయి జనవరి 23 (పి టి ఐ)

స్వతంత్రపార్టీ జనరల్ సెక్రటరీ ఎస్. పి పోచన్ పాల్ కలయికద్వారా నేషనల్ డెమోక్రటిక్ పార్టీ ఏర్పాటుకావే ప్రతిపాదనను వచ్చేనెల 1 2 తేదీలందు బెంగుళూరులో జరిగే స్వతంత్రపార్టీ సదస్సు పరిశీలించగలదని స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ ఎ ఆర్ మసానీ నేడిక్కడ విలేకరులకు వెల్లడించారు

దేశంలోని రాజకీయ పరిస్థితులను గురించి తమపార్టీ సభ్యులు వ్యక్తంచేసిన అభిప్రాయాలను ప్రస్తావించారు

ఈ విలీనీకరణ సమస్యపట్ల యితర పార్టీ లనుండి తగినంత ప్రోత్సాహం అభి నవేదన్న విషయాన్ని అంగీకరించారాయన పార్టీ ఎన్నికలలో ప్రతి పక్షాలకు విజయం లభించే దుకు అనుకూల వాతావరణాన్ని సృష్టించేందుకు కృషి జరగాలన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసారాయన.

గత రెండేళ్లలో ప్రతిపక్షాలకు చెందిన ఈ పార్టీలమధ్య ముఖ్యంగా పైజాతులకు సంబంధించి, లోక్ సభకు జరిగిన ఉపఎన్నికల విషయంలోను అభిప్రాయభేదాలు అభివృద్ధి చెందుతున్నట్లు శ్రీ మసానీ పేర్కొన్నారు

సైప్రస్‌లో మరొక సమితి అధికారి

ఐక్యరాజ్యసమితి జనవరి 24 (రాయిటర్)

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఊతాంట్ అర్థిక సాంఘిక వ్యవహారాల విభాగంలో పనిచేస్తున్న సీనియర్ అధికారి శ్రీ జార్జబోర్డ్ ను సైప్రస్ లో తన ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ కిమిసింగ్ గ్యానీ బృందంలో సభ్యుడుగా నియమించారు

శ్రీ బోర్డ్ ఏ కార్యక్రమాలను నిర్వహించేది లేక ఆయన సైప్రస్ లో ఎంతకాలం ఉండేది తెలియడంలేదు

కాంగ్రెస్ నూతన కార్యవర సమావేశం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
న్యూఢిల్లీ, జనవరి 24

కాంగ్రెస్ నూతనాధ్యక్షుడు శ్రీ కె కామరాజ్ ప్రధానంగా ఏర్పాటు చేస్తున్న వర్కింగ్ కమిటీ సమావేశ ఫిబ్రవరి మొదటి వారంలో ఢిల్లీలో జరుగగలదని తెలుస్తున్నది

అమెరికా అణ్వస్త్ర ప్రయోగం

వాషింగ్ టన్ జనవరి 24 (ఎపి)

అమెరికా నిన్న నెవడా ప్రయోగ స్థలంలో భూగర్భ అణ్వస్త్ర ప్రయోగం చేసినట్టు అణుశక్తి సంస్థ ప్రకటించింది.

అమ్మకంపన్ను తగ్గింపు బిలుపు అమెరికా సెనేట్ ఆమోదం

వాషింగ్ టన్, జనవరి 24(ఎ పి)

అమెరికా సెనేట్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కమిటీ నిన్న 12-5 వోట్లతో అమెరికా ఆదాయపు పన్నులో 1,160 కోట్ల డాలర్ల తగ్గింపు ప్రతిపాదనను ఆమోదించింది ఉపన్యాసతగ్గింపు బిలుపు ప్రతినిధుల సభ నిన్నటి రోజు 2వ సారి ఆమోదించినది

అమెరికా ఆర్థిక వ్యవస్థ విస్తృతమవడానికి దోహదం కలిగే ఉద్దేశ్యంతో ఇదివరలో కన్సర్వేటివ్ కాంగ్రెస్ సభ్యులు తమ ప్రతిపాదనలు ఆమోదించుటకు ప్రయత్నించారు కాని సెనేట్ ఆమోదించిన పన్ను తగ్గింపు ప్రతిపాదనలు ఆమోదించుటకు నిరాకరించారు

నైట్రిక్ ఆమ్లంత్రాగి యువతుని మరణం

[illegible] జనవరి 24

[illegible] 22వ వయ [illegible] ఆదివారి పూట [illegible] డాక్టర్ [illegible] ఎ ఎ [illegible] తగలి [illegible] అక్కడ మరణించాడు.

వాణిజ్య భూమి

నగర స్టాక్ ఎక్స్ఛేంజిలో పరిమితంగా వ్యాపారం

హైదరాబాదు, జనవరి 24 (పి టి ఐ.)

ఈ వారాంతంలో హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం స్వల్పంగా ఉండి, ఉస్మాన్ షాహి, నిర్మూర్ పేపర్, తుంగభద్రా ఇండస్ట్రీస్, ఆంధ్ర సెక్టాస్ సిమెంట్ కంపెనీ షాటాలకే పరిమితమైంది.

నేటి ముగింపు ధరలు

అర్డినరీ:— ఆజమ్‌జాహి 68-00; డి.సి ఆర్, 79-00; ఎమ్ ఎస్ కె 1-62; సిర్ సిల్క్ 10-25; ఉస్మాన్ షాహి 48-00; సూర్యలక్ష్మి 2-50, నిర్మూర్ పేపర్ 12-56; కెమికల్ అండ్ ఫార్మ్యూటికల్స్ 23-00; కెమికల్ అండ్ ఫెర్టిలైజర్స్ 9-00; బయోకెమికల్స్ 4-06; నిజామ్ సుగర్ 58-00. సింగరేణి 9-75; ఆంధ్ర సెక్టాస్ సిమెంట్ 29-25; తుంగభద్రా ఇండస్ట్రీస్ 9-69; రోలర్ ఫ్లోర్ 4-50; హైదరాబాదు పోటరీస్ 12-00; వనియమ్ సిమెంట్స్ 100-00; ఇండియన్ టెలిఫోటర్స్ 50-00; ఆటోఫిన్ 50-00; అల్విన్ మెటల్స్ 12-25; హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 81-00; మోపెడ్స్ ఇండియా 2-50.

ప్రిఫరెన్స్:- ఎస్.ఎస్. రైస్ 5 శాతం 210-00; ఎస్. ఎస్. రైస్ 6 శాతం 224-00; నిజామ్ సుగర్ 5 శాతం 19-00; నిజామ్ సుగర్ 4 శాతం 15-00; నిర్మూర్ పేపర్ 6 శాతం 88-00; సిర్ సిల్క్ 6 శాతం 125-00; వరీర్ మల్టాన్ 7 శాతం 95-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 1/2 శాతం (1974) 99-81; 4 1/4 శాతం (1970) 98-12; 4 1/4 శాతం (1972) 97-75; 4 శాతం, (1967) 97-00; 4 శాతం (1968) 97-00. 4 శాతం (1969) 97-00; 4 శాతం (1971) 96-50

హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00; 4 శాతం (1968) 97-00 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బాండ్లు 4 1/4 శాతం. (1970) 92-00

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

నేడు మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపార మందకొండిగాను, పరిమితంగాను ఉంది

నేటి ముగింపు ధరలు

బాయిలర్ జాబితా:- దక్కన్ సుగర్ 11-80; బూమాంటెక్స్ 2-88, కొచ్చిన్ మలబార్ 6-40; కన్సాలిడేటెడ్ కాఫీ 19-45; కౌకర్ లాసిన్యాబ్లీ 4-20; పెరియకరమలై 3-40; లక్ష్మి 3-00 మదర్ 33-50; సౌత్ ఇండియా విస్కోస్ 133-00; తిరువాన్కూర్ రేయాన్స్ 24-0; అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 18-30; ఆశోక్ లీల్యాండ్స్ 7-03; బాల్మియా సిమెంట్స్ 12-12; ఇండియా సిమెంట్ 5-48; వెట్టూరు కెమిక్స్ 12-20

నగదు జాబితా

సెక్యూరిటీలు:— భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985) 100 10 4 1/2 శాతం (1981 101-00 మద్రాస్ ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970, 98-60, 4 1/4 శాతం (1972) 98-00; 4 1/2 శాతం (1974) 99-06

బ్యాంకులు:— ఇండియన్ బ్యాంకు 147-00; ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 146-08; పంజాబ్ నేషనల్ బ్యాంక్ 19.25

సుగర్స్:- ఆంధ్ర 17-86; శాంతి 110-30. ఇండి 38-15; కె.సి పి. 23-90; మైసూరు 44-65

రబ్బర్స్:- కైలాస్ 6-35; మలంకరా 15-37; రాజగిరి 20-52; వైకుంఠం 33-75

టీ:- దేవపోలా 24 60; హెలిబురియా 12-70; పెల్యాండ్ 1-62; వాన్ డర్ 22-57; పీర్ షేడ్ 20-50; యునైటెడ్ నీలగిరి 23 75

కాఫీ- కాఫీల్యాండ్స్ 15-62; రాజేంద్ర 1-42

టెక్ స్టైల్స్:- బిర్లా కాటన్ హోమ్స్ 294-00, వెగుళూరు పులెస్ 236-00 కోయంబత్తూరు కాటన్ 167-00; కోయంబత్తూరు పవర్ 258 50; లక్ష్మి 216-00 మెట్టూరు 286 00 సిమియర్ 280-00; రాజలక్ష్మి 99 00. వసంత 255-00; వెంకటేశ్ 50-00

సిమెంట్స్: ఓరిస్సా 15-56

కెమికల్స్:- ఫ్యాక్స్ 5-56, తిరువాన్కూరు కెమిక్స్ 18 87

ట్రాన్స్పోర్ట్:- స్టాండర్డ్ మోటార్స్ 0—33, ట్యూబ్ ఇన్వెస్ట్ మెంట్స్ 115-00

ఇతరములు — బిన్నీ 282—00; గార్డ్రిచ్ డమ్ 188-50; మద్రాస్ రబ్బర్ 19-50; ప్యాక్టికల్ కన్సా 10 బ్యాలీస్ ఇండియా 138-00; టెక్స్ టూల్స్ 145-00; యునైటెడ్ ప్రొటెక్ 83-25, వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 284-00.

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

నిర్లక్ష్యం చేయబడిన కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం మందకొడిగా సాగి షాటాల ధరలు తగ్గుముఖంగానే ఉన్నాయి

నేటి ముగింపు ధరలు

క్లియర్డ్ సెక్యూరిటీలు:— బిర్లా 38-62; బుర్రాకూర్ 16-00; దన్‌లప్ 86-75; గెస్టకీన్ విలియమ్స్ 26-62; హకూరా 17-87; హిందీ మోటార్స్ 18-81; ఇండియన్ అల్యూమినియమ్ 28-87; ఇండియన్ కేబుల్ 86-87; కె కె కాటన్ 12-81; ఇండియన్ కాపర్ 3-80; ఇండియన్ బరన్ 24-78; జైపూర్ ఉద్యోగ్ 11 69; ఓరిస్సా సిమెంట్ 18-50; కోరాస్ ఇండియా 27-44; ఓరియంట్ పేపర్ 37-75; రాలీ టాటాస్ ఇండియా 11-84; శ్రీ గోపాల్ 25-00; టెక్ స్టైల్ మెమిపరి 27-45.

కాష్ క్లియర్ సెక్యూరిటీలు: శాతరుణం. (1966) 65-65; 4 శాతం రుణం (1969) 99-50; 4 శాతం రుణం 1979) 98-45; 4 శాతం ఆప్షనల్ రుణం (1969) 98-14.

బ్యాంకులు:- యునైటెడ్ (రు 10 లు) 8-50; యునైటెడ్ కమర్షియల్ 71-50.

షాటర్స్:- కాన్పూర్. 6.50; ఎల్జిన్ 21-95; జయశ్రీ 15-94; వర్సెల్ 96-00; శ్రీ మధుసూదన్ 14.00.

బోగు:- ఘుసిక్ అండ్ మన్సియా 14-12; హుగ్లి లాడిక్స్ 5.00; రాణిగంజి 13-56; వెస్టర్న్ బెంగాల్ 8-69.

జనవరి; — ఆంగ్లో ఇండియా 180-00; బాల్లి. 250-00; చటర్జీ 22-87; బడ్ బడ్ 138-00; చిత్తరంజన 10-00; డెల్టా 148-00; ఇండియా 15-00; కిన్నిసన్ 129-50. సన్కరవర 6—00; న్యూ సెంట్రల్ 13—00; రిలైయన్స్ 7-94.

ఇంజనీరింగ్స్:- భారతీయ ఎలెక్ట్రిక్ 14-12; బ్రిటానియా 9-75; బిహారీ మెటల్స్ 12-19; బర్న్ 305-00 విజయ్ ఇంజనీరింగ్ 19-15.

ఇతరములు:- అస్బెస్టోస్ సిమెంట్ 7-00; మెటల్ కార్పొరేషన్ 7-87; అశోకా 6-62; బాల్మియా 12-00; సోప్ వ్యాలీ 4-22; అశ్వనీ 31-62; స్మిత్ స్టాన్ స్ట్రీట్ 13-00; కలకత్తా ఎలెక్ట్రిక్ 14-81; ఉత్తర ప్రదేశ్ ఎలెక్ట్రిక్ 166-00; అంగెలో బ్రదర్స్ 26-37; వసియాటిక్ ఆర్బన్ 13-00; బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ 8-50 బ్రిటిష్ పెయింట్స్ 22-00; ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ 13-12. జెనరల్ ఫైర్ 8-87; గుడ్ ఇయర్ 29-0; హిందాల్కో అల్యూమినియమ్ 13-00; ఇండియన్ టూ కో 9-87; ఇండియా కార్బన్. 15-50; జె కె. సింథటిక్ 11-50; మార్టిన్ బర్న్ 28-00; మెటల్ డిస్ట్రిబ్ 4-00; మెటల్ బాక్స్ 1-00; ఫిలిప్స్ కార్బన్ 14 81; తుంగభద్రా ఇండస్ట్రీస్ 8 75 యూనియన్ కార్బైడ్ 39 87; యూనివర్సల్ కేబుల్ 11 75; యూనివర్సల్ ఎలెక్ట్రిక్ 9 19; ఫిలిప్స్ ఇండియా 26-87; బెంగాల్ పేపర్ 26-56; టిటాగుర్ పేపర్ 16 00; ఇండియా పేపర్ పల్స్ 18 62; మిడ్నాపూర్ జమీందారి 17.75; ఇండియా స్టీమ్‌షిప్ 6 81.

సుగర్స్:- రజాబులాండ్ 10-00; ఎస్ కె జి 7-56

టీ:- బాగ్ మారి 13-50; బెంటఖాలీ 7-75; దౌరాలిబ్రా 8-00 మౌడ 11 75; పత్రకోల 185-00; పూర్ణాగ్ 8.12

ప్రిఫరెన్స్:-స్వదేశీ 6-37; శ్రీ మధుసూదన్ 57-00; స్వదేశీ 66-60; బడ్ బడ్ 95-00; హుకుమ్‌చంద్ 98-00; హకూరా (పి ప్రిఫరెన్స్) 95-50; లారెన్స్ 71-00; రిలైయన్స్ 119-00 ఇండియన్ బరన్ 80-00; సెప్టెంబరు మాన్యు ఫ్యాక్చరింగ్ 54-00; టెక్ స్టైల్ మెమిపరి 6-1/4 శాతం 100 50 బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ 104 50, శ్రీ గోపాల్ (ప్రథమ) 104-50

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు చాలా సంకుచితంగా సాగాయి నేటి ముగింపు ధరలు ఇచ్చిన చుట్టి ముగింపు ధరలవద్దనే ఉన్నాయి

నేటి ముగింపు ధరలు

టాటా ఆర్డినరీ 144-75; ఇండియన్ బరన్ 24-76; బొంబాయి డెయింగ్ 61-80; సెంచరీ 674-00; బోహినూర్ 331-75; స్టాండర్డ్ 781-00; స్వదేశీ 246-50; అశోక్ లేలాండ్ సిమెంట్ 152-25 లాహోర్ సుగర్ 229-00; బొంబాయి బర్మా (పాతది) 60-20; వెస్టన్ రేయాన్స్ 416-00; హిందీ మోటార్స్ 18-80; ప్రీమియర్ ఆటోమొబైల్స్ 97-00; ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 160-00 ఇండియా 13 64 టాటా కెమికల్స్ 18-20; టాటా లోకోమోటివ్స్ 290-50; వోల్టాస్ 264-00.

నూనెగింజల మార్కెట్

బొంబాయి

నేడు బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో వ్యాపారం మిశ్రమ ధోరణిలో సాగింది ధరలలో స్వల్ప హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ మొత్తం మీద ధరలు తగ్గుముఖంగానే సాగాయి. నేడు మార్కెట్ ప్రారంభంలో కొంచెం పెరుగు కనిపించినా మద్దతులేకపోవడంతో ఆముదాల ధర మందకొడితనంగా మారింది ఒక ప్రముఖ వనస్పతి వ్యాపారసంస్థ అదేపనిగా కోరడంవలన పరుగు రాబడి వెనక్కిగా అరగడంవలన వేరుసెనగ ధర మెరుగుగా ఉంది ఆముదాలలో 8వేల బ్యాండీలు, వేరుసెనగలో 25వేల బ్యాండీల వ్యాపారం జరిగింది

ఆముదాలు (మార్చి) ప్రారంభం 170-25 ముగింపు 168-75 (బూస్) ముగింపు 170-75

వేరుసెనగ (ఏప్రిల్) ప్రారంభం 238-12 ముగింపు 234 50

వేరుసెనగ తెలంగాణ (ఏప్రిల్) 182-00.

అవిసెలు (మార్చి) ముగింపు 87-12 జూన్ ముగింపు 88-00.

హైదరాబాదు

హైదరాబాదు నూనెగింజల బాయిదా మార్కెట్‌లో ధరలు:-

(ఫిబ్రవరి ప్రారంభం 18-25; ముగింపు 18 25

(ఏప్రిల్ ప్రారంభం 18-92; ముగింపు 18-70

వేరుసెనగ తెలంగాణ: వ్యాపారం లేదు.

రెడీ ధరలు:— ఆముదాలు 63 00; ఆముదం 18-40; వేరుసెనగ 80-00; వేరుసెనగనూనె 18-25; వేరుసెనగ తెలంగాణ 25 25

ప్రత్తి మార్కెట్

బొంబాయి

నేడుకూడా బొంబాయి నూనెగింజల బాయిదా మార్కెట్‌లో ధరలు ఊర్ధ్వముఖంగానే సాగాయి చురుగుగా సాగిన వేళలో ధరలు పెరిగాయి మొత్తంమీద 25 వేల బేళ్ళ వ్యాపారం జరిగింది.

ఐ సి సి. మొగలాయి జరిలా (మార్చి) ప్రారంభం 764 00; ముగింపు 754-75; (మే) ముగింపు 758 50.

రెడీ ధరల మార్కెట్ స్థిరంగాఉంది

నగర మార్కెట్

కొత్తూరి సీతయ్య గుప్త

ఫోన్ : 41255

100 కిలో గ్రాముల చూపకం

శుక్రవారం 24-1-64

పన్నబియ్యం	75-00	84-00
పన్నబియ్యం కొ	60-00	65-00
19 నెం బియ్యం	55—00	60—00
దొడ్డు బియ్యం	55—00	65—00
గొల్లె బియ్యం	50-00	52-00
అక్కుళ్ళు	56—00	67—00
అక్కుళ్ళు పాత		—
ఢిల్లీ లోగాలు	—	—
తెల్ల జొన్నలు	46—00	50—00
చప్పిడి జొన్నలు	36—00	40—00
పత్తి	36—00	38—00
పసుపు	140—00	166—00
పెద్ద కందులు	61—00	64-50
ఎర్ర కందులు	57—00	60—00
పెసలు	54—00	60—00
మినుములు	58—00	64—50
పెసరగట్టు	51-50	52-50
ఉలవలు	27-50	28-50
శెనగలు	55—00	65—00
బియ్యం	100—00	190—00
చింతపండు	25—00	60—00
ఉప్పిగడ్డ	20—00	27—00
గోధుమలు	60—00	72—00
కుసుమలు	48—00	51—00
నువ్వులు	100—00	125—00
యిలాలిపలుకు	75—00	80—00
పెద్దయిలాలి	98—00	102—00
ఆముదాలు	59—00	61-50
పత్తిగింజలు	32—00	38—00
మూనె	18-00	—
పెద్ద కందిపప్పు	88—00	90—00
చిన్న కందిపప్పు	84—00	85—00
మినప పప్పు	83—00	85—00
పెసర పప్పు	79—00	80—00
శెనగ పప్పు	65—00	68—00
ఎరిపెసగ పప్పు	80—00	81-00
లంక పప్పు	65—00	66-00
ధనియాలు	75—00	95—00

బొంబాయి మార్కెట్

శుక్రవారం 24-1-64

బులియన్ వెండి	260-50
బంగారుతుక్కు	650—00
తుక్కుబాగం	282—00
సీసం	219—00
తగరం	328-00
రాగి	91—00
పాదరసం	2150
కర్పూరం	26—00
బంగారు	325—00

నూనెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దది	46—75
నిజాం	47—75
కోరమాండల్ రెడి	49—00
అవిసె పెద్దది	37—62
చిన్నది	36—25
ఆముదాలు (మద్రాసు, పెద్దది	33—62
	32—87
వేరుసెనగ మూనె రెడి	18—70
అవిసె మూనె	75—50
ఆముదం మొదటి రకం	15—90
రెండవ రకం	13—95
కొబ్బరిమూనె	28—35
మిరియాలు	150—00



ఆంధ్రప్రదేశ్ అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాలకు ఈ నెల 24వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీలో ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం

సోషలిస్ట్ శక్తుల సమైక్యతకు కామరాజ్, జయప్రకాశ్ చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 24 (పి టి.ఐ.)

కాంగ్రెస్ అధ్యక్షుడు సూచించిన పద్ధతిలో సోషలిస్టు శక్తుల సమీకరణ పార్టీ అత్యవసర దృష్ట్యా సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ శ్రీ కామరాజ్ సమావేశానికి విశేష ప్రాధాన్యతనిచ్చారని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

పశ్చిమాసియా సోషలిజంలో విశ్వాసం కల పార్టీ అధినాయకులతో "సంప్రదింపులు" ప్రారంభించనట్లయితే సోషలిస్టు సమైక్యత గురించి పరిశీలనమాట్లాడడం నిష్ఫలం కాగలదని శ్రీ జయప్రకాశ్ నిన్న ఉదయపూర్‌లో అన్నారు.

గత రెండు రోజులలో శ్రీ మతి అరుణా అసఫలీ, శ్రీ అశోక్ మెహతా ఉభయులూ శ్రీ కామరాజ్‌ను కలుసుకొని భువనేశ్వర్ మహాసభలో ఆమోదించిన సోషలిస్టు విధానాలను, ఆశయాలను అమలులో పెట్టవానికి గ్రాంగానే చర్యలలో కాము పరిపూర్ణంగా తోడ్పడగలమని హామీ నిచ్చారు

కామరాజ్, జయప్రకాశ్ చర్చలు ప్రస్తుతానికి ప్రాథమిక దశలో ఉన్నాయి తరువాత "గట్టి సంప్రదింపుల" రూపం దాలుస్తాయి.

కామరాజ్—జయప్రకాశ్ చర్చలు రేపటి నుండి ప్రారంభమవుతున్నాయి.

చైనా దురాక్రమణ ప్రతిఘటనకు బ్రిటన్ తోడ్పాటు

మౌంట్ బాటన్ హామీ

న్యూఢిల్లీ, జనవరి 24 (పి టి ఐ)

"మీ దేశ ఉత్తర సరిహద్దులలో పొంచిఉన్న ప్రమాదాన్ని ఎదుర్కొనడంలో మేం మీకు సంపూర్ణంగా తోడ్పడతాం" అని బ్రిటన్ రక్షణ సిబ్బంది ప్రధానాధికారి ఎర్ల్ మౌంట్ బాటన్ నేడిక్కడ భారత దేశానికి హామీ ఇచ్చారు

శ్రీ మౌంట్ బాటన్ తన కూతురు లేడీ బ్రాబోర్న్ సమేతంగా నేడు ఇక్కడికి వచ్చారు శ్రీ జి యల్. నందా, శ్రీ వై బి చవాన్, భారత సైనిక త్రివిధదళ ప్రధానాధికారులు, శ్రీ హెచ్ సి. దాసప్ప, డాక్టర్ కె.ఎల్ రావు బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాల్ గోర్ బూత్‌తో సహా పాలం విమానాశ్రయం వద్ద ఆయనకు స్వాగతం చెప్పారు.

స్వతంత్రపార్టీ మహాసభకు రాష్ట్రంనుండి 190మంది ప్రతినిధులు

హైదరాబాదు, జనవరి 24 (ఎ ఎన్ ఎస్)

బెంగుళూరులో వచ్చేనెల 1,2 తేదీలలో జరిగే అఖిలభారత స్వతంత్రపార్టీ మూడవమహాసభలో ఆంధ్రప్రదేశ్ నుండి ప్రతినిధులు 190 మందికి పైగా పాల్గొంటారు. అఖిల భారత స్వతంత్రపార్టీ సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ, జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఈ నెల 30,31, తేదీలలో బెంగుళూరులో జరుగుతాయి. వచ్చేనెల 2వ తేదీ సాయంత్రం బహిరంగ సభజరుగుతుంది.

రాజ్యాంగం సవరణబిల్లు అదనపు భూమిశిస్తు విధింపు మొదలైన సవాటికి వ్యతిరేకంగా తలపెట్టిన సత్యాగ్రహం విషయమై కేంద్ర పార్టీ నిర్ణయం చేస్తుంది

రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ జి హనుమంతరావు స్వతంత్రపార్టీ బెంగుళూరుసభ ప్రాముఖ్యాన్ని ప్రస్తావిస్తూ చేసిన ప్రకటనలో సభకువచ్చే ప్రతినిధులకు వసతి సౌకర్యాలు కల్పించడానికి ఆహ్వానసంఘం కృషి చేస్తున్నదన్నారు.

సోవియెట్ ప్రధాని ప్రతిపాదనకు నెహ్రూ సమాధానం

మాస్కో జనవరి 24 (పి టి ఐ)

సరిహద్దు వివాదాల పరిష్కారంలో బలప్రయోగానికి స్వస్తిచెప్పాలని కోరుతూ సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ అన్ని ప్రభుత్వాలకు పంపిన లేఖకు ప్రధానిజవహర్ లాల్ నెహ్రూ పంపిన సమాధానం సోవియెట్ సభ్యులకి అందజేయడం జరిగినది

శ్రీ నెహ్రూ లేఖలో అంశాలు వెల్లడించనప్పటికీ ప్రధాని కాము ఇదివరకే బహిరంగంగా వెలిబుచ్చిన అభిప్రాయాలను, భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ ఆమోదం అంతర్జాతీయ వ్యవహారాల తీర్మానం అంశాలు దానిలో ఉన్నట్టు తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ సమాధానం సరిహద్దు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సోవియెట్ ప్రధాని కోస్తున్న అభ్యర్థనతో స్థూలంగా సంకీభవిస్తున్నట్టు తెలుస్తున్నది

శ్రీ నెహ్రూ సమాధానాన్ని భారత రాయబారి శ్రీ టి. ఎన్ కౌల్ సోవియెట్ ప్రభుత్వానికి అందజేశారు.

లలితకళలు చేతివృత్తుల ప్రదర్శనలో బహుమతుల వివరాలు

హైదరాబాద్, జనవరి 24 (ఎ ఎన్ ఎస్)

రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (శ్రీ) పి చంద్రారెడ్డి ప్రారంభోత్సవంచేసిన లలితకళలు, చేతివృత్తుల ప్రదర్శనలో పాల్గొన్న ఈ క్రింది వారికి బహుమతులు నేడు లభించాయి :-

ఛాయాచిత్రాలు: మొదటి బహుమతి శ్రీ ఇ బి దాస్ సికింద్రాబాద్ వారికి రెండవ బహుమతి శ్రీ కె. కె మోహనరావు (వేంకటేశ్వర యూనివర్సిటీ) చిత్రపటాలు. మొదటి బహుమతి శ్రీ జగన్నాథరావు ఆంధ్రా యూనివర్సిటీ) శ్రీ సుందర్ రాజ్ (ఉస్మానియా యూనివర్సిటీ) వలువు. తెలుపు మొదటి బహుమతి శ్రీ భగవంతరావు (ఉస్మానియా యూనివర్సిటీ రెండవ బహుమతి శ్రీ పి ఎస్ ప్రభాకర్ (ఆంధ్రా యూనివర్సిటీ) చేతివనులు: మొదటి బహుమతి శ్రీ వీరభద్రరావు రెండవ బహుమతి శ్రీ మాధవరావు (ఆంధ్రా యూనివర్సిటీ).

తూర్పు పాకిస్తాన్‌లో మాజీ మంత్రి మనోరంజన్ ధార్ అరెస్ట్

కలకత్తా జనవరి 24 (పి టి ఐ)

తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వంలో పూర్వం మంత్రిగా పనిచేసిన మనోర జన్ ధార్‌ను జనవరి 22వ తేదీ నాడు మైమన్ సింగ్ జిల్లాలో అరెస్టు చేసినట్టు కేంద్రానికి తెలిసిన విశ్వసనీయ సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

న్యాయ, సైనిక శాఖలలో అవినీతి సమస్యపై పరిశీలనకు ప్రత్యేక సంఘాలు

సంతానం కమిటి సిఫారుచేసే సూచన

బొంబాయి జనవరి 24 (పి టి ఐ)

రెండు, లేక మూడు నెలలలో తాము ప్రభుత్వానికి సమర్పించనున్న నివేదికలోని సిఫార్సులన్నిటిని అమలు జరిపిన పక్షంలో దేశంలోని అవినీతి చాలావరకు నిర్మూలించడం సాధ్యమని కేంద్ర మంత్రి నియమించిన అవినీతి నివారణ కమిటీ అధ్యక్షుడు శ్రీ కె సంతానం తమ విశ్వాసాన్ని వ్యక్తం చేసారు.

దేశంలో అవినీతి తగినంతగా తగ్గినప్పటికీ శ్రీ సంతానం తమ వాగ్దానాన్ని నిల్పించినట్లు పరిగణించవలసి ఉంటుందని శ్రీ సంతానం అన్నారు

శ్రీ సంతానం తమ వాగ్దానాన్ని ఎంతవరకు నిల్పించగలరనే విషయంపై గణాంక వివరాల చర్చకు దిగడం తనకు సమ్మతం కాదని ఆయన అన్నారు.

సంతానం కమిటి అభిప్రాయ సేకరణ కార్యక్రమం నేటితో ముగిసింది ఈ కమిటీ సభ్యులు ఢిల్లీకి వెళ్లుతుది నివేదిక రచన జరుపుతారు ఇంతవరకు హోంమంత్రికి సమర్పించిన శాస్త్రాలు నివేదికలను కూడా తుది నివేదికలో పొందుపరుస్తారు

తమ కమిటీ న్యాయ సైనిక శాఖలలో అవినీతి సమస్యపై పరిశీలన జరపలేదని ఆ రెండు శాఖల పరిశీలనకు ప్రత్యేక కమిటీల నియామకానికి తమ నివేదికలో సూచించనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ఉత్తమరకం జొన్న విత్తనాల ఉత్పత్తికి అంబర్ పేటలో కృషి

(ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 24

నేటి కాల పరిస్థితులలో నాణ్యత ఉత్పత్తి చేయడానికనువైన జొన్న విత్తనాలను గుర్తించడానికి అంబర్ పేట పరిశోధనా కేంద్రంలో కృషి జరుగుతున్నది.

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ డైరెక్టర్ శ్రీ వి రామన్ మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వ" మేధావి డర్ "శ్రీ యస్ విఠల్ రావు అంబర్ పేట కేంద్రంలో ఈ పరిశోధనా కృషిని గూర్చి వివరించారు.

జొన్న పంట మన దేశంలోని ముఖ్యమైన పంటలలో ఒకటి.

రాక్ ఫిలర్ ధర్మ నిధివారు ప్రపంచ మంతటా ఉత్పత్తి అయ్యే 600 రకాల జొన్నలను పేర్కొంటారు. గోగాలకు చీడను గురికాకుండా అన్ని కాలాలలో ఉత్పత్తి కాగల జొన్నలను తయారు చేయడానికి ఈ కేంద్రంలో పరిశోధన సాగిస్తున్నారు,

ఉగాండాలో సైనిక తిరుగుబాటు వైఫల్యం

కంపాలా జనవరి 24 (ఏ పి)

ఉగాండా రైఫిల్ దళ తలపెట్టిన తిరుగుబాటు యత్నం బ్రిటిష్ సైనిక దళాల రాకతో పూర్తిగా అణగిపోయినట్టు కనిపిస్తున్నది

ఉగాండాలో తిరిగి ప్రశాంత పరిస్థితి

సైనికుల బ్యారక్స్‌లోకి వెళ్ళినట్టు ప్రధాని వివరణ

జింజా శిబిరంలోని కొందరు సైనికులు అధికారులను నిర్బంధించి తిరగబడటంతో తాము బ్రిటిష్ సహాయాన్ని కోరినట్టు ఉగాండా ప్రధాని మిల్టన్ ఒబోటే నేడు ఇక్కడ వివరించారు

బ్రిటిష్ సేవలు కాంతిభద్రతల పరిరక్షణలో తోడ్పడుతాయనీ ఇయితే వారి అవసరం ఎంతో కాలం పాటు ఉండబోదనీ ఆయన అన్నారు జింజాలో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదనీ తిరుగుబాటు జరిపిన సైనికులు బారికి బ్యారక్స్‌లోకి వెళ్ళిపోయారని ఆయన తెలిపారు సైనికుల దగ్గర ప్రభుత్వం పట్ల భక్తి శ్రద్ధలతో ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు

మంబాసాకు బ్రిటిష్ అదనపు బలాల తరలింపు

కెన్యాకూడా సైనిక బలగాన్ని అభ్యర్థించినట్టు శాన్స్ ప్రకటన

మంబాసా జనవరి 24 (యాయిటర్)

రాయల్ నౌకాదళ నౌకలైన "రిలే" "ఓవెన్"లలో రెండు రెజిమెంట్ల బ్రిటిష్ సేనను ఇక్కడికి రప్పించారు.

జాంజిబార్, టాంగనీకాలలో పరిస్థితి విషమిస్తే వినియోగించే నిమిత్తం ఈ సేనను సన్నద్ధంగా ఇక్కడ ఉంచుతారు.

సేనలను తరలించే నిమిత్తం బ్రిటిష్ వైమానికదళ విమానాలు మంబాసా విమానాశ్రయంలో సన్నద్ధంగా ఉన్నాయి

సైనిక బలగానికి కెన్యా అభ్యర్థన: శాన్స్ ధ్రువీకరణ

లండన్, జనవరి 24

సైనిక బలాలను పంపవలసిందని కెన్యా ప్రభుత్వంకూడా నిన్నటి రోజున అభ్యర్థించినట్టు కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి డంకన్ శాన్స్ నేడిక్కడ ధ్రువీకరించారు

ఇరుగుపొరుగు రాజ్యాలలో జాంజిబార్ టాంగనీకా. ఉగాండా సంభవిస్తున్న కల్లోలాలు తమ దేశానికికూడా వ్యాపించవచ్చునని కెన్యా ప్రభుత్వం తెలిపిందని ఆయన అన్నారు

ఉగాండాలో బ్రిటిష్ సేనలు కంపాలా నగరంలోని విమానాశ్రయం, తదితర కీలక ప్రదేశాలను కాపాడుతున్నట్టు ఆయన తెలిపారు.

జోటు చార్జీలులేక శాస్త్రి గంగానదిని ఈదుతూ వెళ్ళిన రోజులు

న్యూఢిల్లీ జనవరి 24 (పి. టి ఐ.)

పళ్ళాలు గేళ్ళ వయస్సులో లాల్ బహదూర్ శాస్త్రి వారణాసిలో తదుపుకుంటున్నప్పుడు గా స్కూలుకుండి ఇంటికి వెళ్ళడానికి బోటు చార్జీలేక గంగానదిని ఈది వెళ్ళేవారు

కొంతమంది మిత్రులు నేడు ఆయన సమక్షంలోనున్నప్పుడు వారిలో ఒకరు ఆ విషయాన్ని గురించి ప్రశ్నించగా శ్రీ శాస్త్రి ఇలా చెప్పారు

"నేను తిరిగి వెళ్ళేసమయానికి కాగా చీకటివడేది. అప్పుడు నేను నదిలో ఈదుతూ వెళ్ళడం చాలా మందికి ఆశ్చర్యాన్ని కలిగించేది బోటులో ప్రయాణిస్తున్న కొందరు "ఇస్ లడ్‌కో దేఖో ఆజీలా తైర్ రహాహై" ఈ బాలుణ్ణి చూడండి. ఇప్పుడే ఈదుతున్నాడు) అని అనేవారు"

అమెరికాసమాచారశాఖ డైరెక్టరుగా నీగ్రో నియామకం

వాషింగ్టన్ జనవరి 24

ఫిన్లాండులో అమెరికా రాయబారిగా ఉన్న కార్ల్ టి రాబెన్‌ను ఎడ్వర్డ్ ఆర్. మర్రో స్థానే అమెరికా సమాచారశాఖ డైరెక్టరుగా ప్రెసిడెంటు జాన్సన్ నియమించారు. శ్రీ మర్రో అనారోగ్య కారణాలవల్ల తన పదవికి రాజీనామా ఇచ్చారు

వైట్ హౌస్ సమాచారాధికారి పియర్ సాలింజర్ ఈ సంగతి తెలుపుతూ ప్రెసిడెంట్ మంత్రిమండలి. జాతీయ భద్రతా సంబంధ సమావేశాలలో పాల్గొనే తొలి నీగ్రో శ్రీ రాబెన్ అన్నారు. ఈయన వయస్సు 36 సంవత్సరాలు

రాబెన్ నియామకాన్ని — అన్ని ముఖ్య ప్రభుత్వ నియామకాల విషయంలోవలెనే — సెనేటు ధ్రువపరచవలసి ఉన్నది హౌస్ సెంకీలో ఈయన స్థానే పనిచేయవలసిన రాయబారి నియామకం ఇంకా జరగలేదు.

జాగ్రత్తగా పరిశీలించిన మీదట ఈ పదవికి శ్రీ రాబెన్‌ను ఎంచుకోవడం జరిగి దని "అమెరికాను గురించి విదేశాలకు వినిపించే ఈ ముఖ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించటానికి ఈయన తగిన సమర్థుడు" అని మంగళవారంనాడు ప్రెసిడెంట్ జ

వందమీటర్ల పరుగు పోటీలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను సాధించిన బాలికలు సకీనాజాఫ్రీ జయలక్ష్మి బ్లాంపిట్రినిడాడ్‌లు పోటీలో పాల్గొంటున్నప్పటి చిత్రం

రాష్ట్ర క్రీడోత్సవాలు:

పరుగుపందేలలో పూర్వపు రికార్డుల అధిగమనం

హైదరాబాద్, జనవరి 24 (పి టి ఐ) ఇక్కడ మైదానంలో జరిగిన ద్వితీయ ఆంధ్రప్రదేశ్ అమేచర్ క్రీడా పోటీలలో పరుగు పందేలు క్రీడాకారులు మరో రెండు రికార్డులను నేడు సాధించారు

1962లో విజయవాడలో 4 వందల మీటర్ల పరుగులో 58.6 సెకండ్ల రికార్డును సాధించగా హైదరాబాదుకు చెందిన ఓంప్రకాశ్ 7 నెలల్లో ఆ రికార్డును అధిగమించారు. అనంతపురానికి చెందిన 4×400 మీటర్లలో మరో రికార్డును సృష్టించింది ఈ రిలేజట్టు 3 నిముషాల 31.6 సెకండ్ల అభివృద్ధితో గత సాధించిన 6 సెకండ్ల రికార్డును అధిగమించింది. నేడు జరిగిన పోటీలో విశాఖపట్నం జట్టు రెండో దిగా వచ్చింది హైదరాబాద్ జట్టు మూడవ దిగా వచ్చి ఇప్పుడున్న రికార్డును భేదించింది.

నేడు జరిగిన మొత్తం 13 పోటీల ఫలితాలివి:

పోటీలు: హైజంప్ (సలాహుద్దీన్ హైదరాబాదు) ప్రథమ ఎస్ అబ్దుల్లా (అనంతపురం) ద్వితీయ ఎ.జి. భాస్కరరావు (విజయవాడ) & వీరభద్రరావు (విశాఖపట్నం) తృతీయ స్థానం 1.67 మీటర్లు.

400 మీటర్లు:- ప్రథమస్థానం పి రాజలింగం (సికిందరాబాద్) ద్వితీయ స్థానం ఎ ఖుద్దూస్ (హైదరాబాద్) తృతీయ స్థానం బి కృష్ణమూర్తి (విజయవాడ) కాలపరిమితి 52.9 సెకండ్లు

100 మీటర్లు:- ప్రథమస్థానం వి వి సీతాపతి (సికిందరాబాద్) ద్వితీయస్థానం ఎర్. కబ్రాల్ (విశాఖపట్నం) తృతీయ స్థానం యం రంగారావు విజయవాడ కాలపరిమితి 113 సెకండ్లు 800 మీటర్లు:- ప్రథమస్థానం పి రాజలింగం (సికిందరాబాద్) ద్వితీయస్థానం అబ్దుల్ ఖుద్దూస్ హైదరాబాద్ తృతీయ స్థానం హమీద్ అలీ (నిజామాబాద్) కాలపరిమితి 2 నిముషాల 6.6 సెకండ్లు.

కాలికులు:- పాటీ పుట్: ప్రథమ స్థానం తమ్మాస్వామిస్త్రీ (హైదరాబాద్) ద్వితీయ స్థానం వయ్యద్ మార్షహాన్ (హైదరాబాద్) తృతీయస్థానం జయలక్ష్మి (హైదరాబాద్) కాలపరిమితి 8 నిముషాల 8.6 సెకండ్లు.

బాలికలు:- పాటీ పుట్: ప్రథమ స్థానం తమ్మాస్వామిస్త్రీ (హైదరాబాద్) ద్వితీయ స్థానం వయ్యద్ మార్షహాన్ (హైదరాబాద్) తృతీయస్థానం జయలక్ష్మి (హైదరాబాద్) కాలపరిమితి 2 నిముషాల 8.6 సెకండ్లు.

హైజంప్:- పాటీ పుట్: ప్రథమ స్థానం తమ్మాస్వామిస్త్రీ (హైదరాబాద్) ద్వితీయ స్థానం వయ్యద్ మార్షహాన్ (హైదరాబాద్) తృతీయస్థానం జయలక్ష్మి (హైదరాబాద్) కాలపరిమితి 8 నిముషాల 8.6 సెకండ్లు.

బాడ్జంప్:- ప్రథమ స్థానం ముదాదర్ ఖాన్ (హైదరాబాద్) ద్వితీయ స్థానం పతివాజాఫీ. తృతీయ స్థానం జయలక్ష్మి దూరం 4.95 మీటర్లు.

100 మీటర్లు - మొదటిసానం పతివాజాఫీ (హైదరాబాద్ రెండవ స్థానం జయలక్ష్మి (హైదరాబాద్) మూడవ స్థానం బ్లాక్ బెట్రిలిదాద్ (హైదరాబాద్ కాలపరిమితి 14.2 సెకండ్లు పురుషులు 200 మీటర్లు.

ప్రథమ స్థానం ఎస్. జాగరు షణ్ (విశాఖపట్నం), ద్వితీయ స్థానం బి విచలపతి (అనంతపురం) తృతీయస్థానం ఇ గంగారావు (సికిందరాబాద్) కాలపరిమితి 23 సెకండు.

బ్రాడ్‌జంప్;- మొదటి స్థానం ఎం సి సుధాకర్ రెడ్డి (అనంతపురం) ద్వితీయ సానం యం నర్సోజీ (సికిందరాబాద్) ముడవ సానం వి పాండురంగారావు విజయవాడ దూరం 6.3 మీటరు

హెవిలెస్ త్రో:- ప్రథమ సానం దేవిడ్ లక్ష్మిదూరం 8.35 మీటర్లు.

బ్రాడ్‌జంప్;- ప్రథమ స్థానము బాదర్ ఖాన్ (హైదరాబాద్) ద్వితీయ స్థానం పతివాజాఫీ. తృతీయ స్థానం జయలక్ష్మిద